

మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

## భక్తుల సౌకర్యార్థం ఏడుపాయలకు ప్రత్యేక బస్సులు

**మెదక్ డిపో మేనేజర్ రవిచందర్**

**కొల్చారం, ఫిబ్రవరి15 ప్రభాతవార్త:** శ్రీ వన దుర్గా భవాని మాత ఏడుపాయల జాతరకు టీఎస్ ఆర్టీసీ మెదక్ డిపో ప్రత్యేక బస్సులు భక్తుల సౌకర్యార్థం నడుపుతుందని, మెదక్ డిపో నుండి 30 ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు డిపో మేనేజర్ రవిచందర్, జూనియర్ క్లర్క్ జూలకంటి సంగమేశ్వర్‌లు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 17 నుండి 21వ తేదీ వరకు బస్సులు నడపనున్నట్లు వివరించారు. ఈ ప్రత్యేక బస్సులు మెదక్ నుండి నాగ్సా న్‌పల్లి మీదుగా ఆలయం వరకు, బాలానగర్, జేబీఎస్, నర్సాపూర్‌ల నుండి పోతంశెట్టిపల్లి మీదుగా ఆలయం వరకు బస్సులు నడుపనున్నామన్నారు. ఈ ప్రత్యేక బస్సులలో ప్రయాణించి భక్తులు భవనీ మాత ఆలయానికి అతి సమీపానికి చేరుకోవచ్చని, ఇది భక్తులకు సౌకర్యార్థంగా ఉంటుందని తెలిపారు. భక్తుల సౌకర్యార్థం తాత్కాలిక బస్ స్టేషన్‌లు, త్రాగునీరు. మరుగుదొడ్లు భక్తుల సౌకర్యార్థం పెడుతున్నట్లు, కావు ఈ అవకాశాన్ని ఆర్టీసీ బస్సుల్లోనే ప్రయాణించి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

## బసవేశ్వర ఎత్తిపోతల పథకం బాధిత రైతులకు పరిహారం

**రైతులకు చెక్కులు అందచేసిన ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి**

**మనూర్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న బసవేశ్వర ఎత్తిపోతల పథకం నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులకు నష్టపరిహారంగా ప్రభుత్వం పరిహారం మంజూరు చేసింది. బుధవారం నారాయనఖేడ్ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి ప్రభుత్వం మంజూరు చేసిన చెక్కులను మండలంలోని బోరం గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బాధిత రైతులకు అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ ఎత్తిపోతల పథకం కోసం భూములు కోల్పోయిన రైతులకు ప్రభుత్వం ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందన్నారు. పథకం పూర్తయితే నారాయణఖేడ్ నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలు సస్యశామలంగా మారడం ఖాయమన్నారు. కార్యక్రమంలో ఆర్‌డిఓ అంబదాస్ రాజేశ్వరరావు, ఆర్ఐ తాజుద్దీన్, బిఆర్ఎస్ పార్టీ మం డల అధ్యక్షులు విటల్‌రావు, మండల ఉపాధ్యక్షులు రాములు, నాయకులు మోహన్‌రెడ్డి, పండరి, అధికారులు పాల్గొన్నారు.



రామాగౌడ్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

### ప్రజల కోసం పనిచేసిన

## నాయకుడు రామాగౌడ్

**ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి**

**పెద్దశంకరంపేట, ఫిబ్రవరి15 ప్రభాతవార్త :** జీవితాంతం ప్రజల కోసం పరితపించిన గొప్ప నాయకులు విగ్రం రామాగౌడ్ అని నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక రేణుక ఎల్లమ్మ దేవాలయం వద్ద ఆయన కుమారుడు విగ్రం వేణుగోపాల్‌గౌడ్ ఏర్పాటు చేసిన ఉమ్మడి రాష్ట్ర గీతా పారిశ్రామిక సంస్థ మాజీ చైర్మన్ దివంగత విగ్రం రామాగౌడ్ విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం మాట్లాడారు. విగ్రం రామాగౌడ్ జీవితం ఇప్పటి తరం నాయకులకు అదర్శమన్నారు. మండల సర్వతోముఖాభివృద్ధికి ఆయన చేసిన కృషి ఎనలేనిదని కొనియాడారు. ప్రజలకు ఏ కష్టం వచ్చినా సహాయం అందించడంలో ముందుండేవాడని తెలిపారు. 30 సంవత్సరాల పాటు ప్రజల కోసం పరితపించిన ఆయన ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి పోయారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జంగం శ్రీనివాస్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మురళీ పంతులు, రైతుబంధు అధ్యక్షులు సురేష్‌గౌడ్, పట్టణ సర్పంచి సత్యనారాయణ, ఎంపీటీసీ వీణ సుభాష్‌గౌడ్, నాయకులు దాదిగారి గంగాధర్, బక్కారెడ్డి, కిషన్‌రావు దేశ్‌పాండే, సుశీలతో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్మన్‌పై అవిశ్వాస తీర్మాన కాపీని కలెక్టర్‌కు అందజేత



అవిశ్వాస తీర్మాన సంతకాలతో కూడిన కాపీని కలెక్టర్‌కు అందజేస్తున్న దృశ్యం

**సదాశివపేట, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:** పట్టణ మున్సిపల్ చైర్మన్‌పై కౌన్సిలర్లు అవిశ్వాస తీర్మానం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సంతకాలతో కూడిన కాపీని జిల్లా కలెక్టర్ శరత్‌కుమార్‌కు అందజేశారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి వడ్ల మహేశ్వరి మాట్లాడుతూ తెలంగాణ మున్సిపల్ 2019 చట్టం ప్రకారం మూడు సంవత్సరాల కాల పరిమితి ముగిసినందున ఆవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను అందరిని సమానంగా చూస్తుందని పార్టీకి ప్రతి కార్యకర్త ముఖ్యమని అధిష్టానం సరైన నిర్ణయం తీసుకుంటుందని ఆశిస్తున్నారన్నారు. ప్రజలకు ఎల్లవేళలా ఉందుబాటులో ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో నసిన్ బేగం, సహజది బేగం, రేశ్మ బేగం, లలిత, నల్ల శివలక్ష్మి, పిచరగడి రేణుక, వోడెల రాజేశ్వరి, కొవూరి లక్ష్మి ప్రసన్న, పులిమామిడి రాజు, పట్లూరి నాగరాజు, శ్రీనివాస్, ఆకుల శివకుమార్, గుండు రవి, ఖుద్దుస్ ఖురేషిలు నాకు సహకరిస్తున్న నాతోటి మిత్రులకు ధన్యవాదాలు తెలిపారు.

## అల్తాఫ్‌కు అండగా నిలిచి ఆదుకోండి

**ఆసుపత్రిలో ప్రాణాలతో కొట్టుమిట్టాడుతున్న వైనం**

**ఆదుకోవాలంటూ కన్నతల్లితండ్రుల వేడుకోలు**

**హుస్నాబాద్, ఫిబ్రవరి15, ప్రభాతవార్త :** హైదరాబాద్‌లోని కిమ్స్ అసుపత్రిలో అల్తాఫ్ (3) పసిప్రాణం చావుబతుకుల మధ్య కొట్టుమిట్టాడుతోంది. ఎవరైనా కరుణామయులు తమ బిడ్డ తనువుకు అడ్డుగా నిలిచి ప్రాణం పోసేందుకు చేయూతనివ్వాలని ఆ కుటుంబం దీనావస్థలో ఆర్థిస్తోంది. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో నివాసముంటున్న అక్కన్నపేట మండలం జనగామ గ్రమానికి చెందిన సద్దాం హుస్సేన్ తల్లి సులతానా అనే ఆటో రిక్షా కార్మికుడు కుటుంబంలోని మూడేళ్ళ చిన్నారి అల్తాఫ్ అనే చిన్నారి మాయరోగం కాటేసేందుకు సిద్దమై శరీరంలో తెల్లరక్తకణాలు విపరీతంగా పెరిగిపోయి మెదడుపై తీవ్ర ప్రభావాన్ని చూపుతున్న క్రమంలో వారు హైదరాబాద్‌లోని గచిచబౌలిలోని కిమ్స్ ఆసుపత్రిలో చేర్పించి చికిత్సను చేయిస్తున్నారు. ఈ క్రమంలో అల్తాప్ చికిత్సకు పదిలక్షల రూపాయలు అవుతాయని వైద్యులు చెప్పడంతో ఎలాంటి అస్తిపాస్తులు లేని సద్దాం కుటుంబం అక్కడో ఇక్కడో అప్పులు సమకూర్చి కేవలం మూడు లక్షల రూపాయల వరకు సర్ధామని బోరున విలపిస్తూ ప్రతికాముఖంగా బోరుమని విలపిస్తూ ఆర్థికసాయం కోసం వేడుకుంటున్నారు. ఈ నేపధ్యంలో సామాజిక మాధ్యమాల్లో విస్త్రృతంగా వేడుకుంటునప్పటికీ దాతలు ఇది నమ్మి కనికరించకపోవడంతో పత్రికల వారి ఎదుట గమ గోడును వెళ్ళబోసుకుంటున్నారు. ఈ చిన్నారి తనువు రక్షించేందుకు దయామయులు ఎవరైనా తమను ఆదుకోవాలని వేడుకుంటూ తన కుమారుడికి పునర్జన్మని ప్రసాదించాలని ప్రజలు, సామాజికసేవకులు, వ్యాఆపరవా ణిజ్య వేత్తలు ముందుకు వచ్చి ఆర్థికంగా ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తూ 9000352620కు గూగుల్‌పేలో కానీ ఫోన్‌పే ద్వార కాని తమకు అందించాలని సద్దాం సుల్తానాల కుటుంబం దీనంగా వేడుకుంటోంది.



ఆసుపత్రిలో ప్రాణాలతో కొట్టుమిట్టాడుతున్న అల్తాఫ్

# సేవాలాల్ స్ఫూర్తి ప్రధాత

## ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

**మెదక్ అర్బన్, ఫిబ్రవరి15 ప్రభాతవార్త:** ఆకలిగొన్న వారికి అన్నం పెట్టాలన్నదే సేవాలాల్ కీలక ప్రభోదన అని, గొప్ప సంస్కరణవాది అని మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. బంజారా గిరిజనుల ఆరాధ్య దైవమైన సంత్ సేవాలాల్ 284వ జయంతి సందర్భంగా బుధవారం స్థానిక ద్వారకానగర్‌లో బంజార భవనం కోసం కేటాయించిన ఒక ఎకరా స్థలంలో అధికారికంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ రాజర్షిషా, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, జిల్లా పరిషత్ వైస్ చైర్ పర్సన్ లావణ్యరెడ్డి, గిరిజన నాయకులు తదితరులతో కలిసి సేవాలాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ సేవాలాల్ ప్రబోధించినట్లు సన్మార్గంలో నడవాలని, సేవ చేయాలని, వారి స్ఫూర్తితో సమాజంలో గౌరవంగా బ్రతుకుతూ మానవ జన్మకు సార్థకత తీసుకురవాలని పిలుపునిచ్చారు. గిరిజనుల అభివృద్ధికి ప్రభుత్వం 10 శాతం రిజర్వేషన్ కల్పించడంతో పాటు గురుకుల పాఠశాలల ఏర్పాటు చేసి చక్కటి విద్యా బోధన అందిస్తుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ తండాలను గ్రామ పంచాయితీలుగా చేయడం ద్వారా పలు సేవలు అందుబాటులోకి వచ్చాయన్నారు. తెలంగాణ ఉద్యమంలో బంజారాలు కదం తొక్కారని, వారి ఆత్మగౌరవాన్ని కాపాడేవిధంగా హైదరాబాద్‌లో బంజారా భవన్ నిర్మించినట్లు తెలిపారు. పూరి గుడిసెల్లో నివసిస్తూ స్వంత జాగా కలిగిన వారికి త్వరలో ఇళ్ల నిర్మాణానికి రూ.3 లక్షలు అందజేయనున్నామని, బంజారా భవన్ నిర్మాణానికి కృషి చేస్తానన్నారు. అంతకుముందు బంజారా వేషధారణలో గిరిజన బాలికలు ప్రదర్శించిన నృత్యాల్లో పాల్గొని హుషారు కలిగిస్తూ సంస్కృతి, సంప్రదాయాలను మరువరాదని సూచించారు. ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి మాట్లాడుతూ మీ తండాలకు మీ పాలన తెచ్చిన ఘనత కేసీఆర్‌దే అని, దేశంలో మొట్టమొదటగా అధికారికంగా సేవాలాల్ జయం తిని మన తెలంగాణలో జరుపుకుంటున్నామని అన్నారు. ప్రభుత్వ పథకాలనను సమర్ధవంతంగా వినియోగించు కోవడంలో గిరిజనులు ముందున్నారని, బంజార భవన నిర్మాణానికి తనవంతు సహకారం అందిస్తానన్నారు. జిల్లా కలెక్టర్ రాజర్షిషా మాట్లాడుతూ 38 తండాల్లో త్వరలో కొత్త గ్రామ పంచాయితీ భవనాలు నిర్మించనున్నామని తెలిపారు. గురుకుల పాఠశాలల సంఖ్య రెట్టింపుతో చక్కటి విద్యా బోధన జరుగుతుందని, పిల్లలు చదువుపై దృష్టి కేంద్రీకరించి జీవితంలో ఉన్నత స్థానాలకు ఎదగాలన్నారు. గిరిజన సంక్షేమ శాఖ ద్వారా అమలు పరుస్తున్న పథకాలు వినియోగించుకొని ఆర్థిక స్వావలంబన సాధించాలని సూచించారు. అనంతరం నిర్వహించిన శోభాయాత్ర కన్నుల పండుగలా జరిగింది. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్‌వో చందు నాయక్, డీఈవో రమేష్, ఆర్డీవో సాయిరాం, జిల్లా పరిశ్రమల అధికారి కృష్ణమూర్తి, డీఎస్పీ సైదులు, కార్యక్రమ కన్వీనర్, జిల్లా యువజన క్రీడల అధికారి నాగరాజు, గిరిజన నాయకులు, కౌన్సిలర్లు, సర్పంచులు, విద్యార్థులు పాల్గొన్నారు.





మున్సిపల్ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న అర్హత సాధించని డబుల్‌ఇండ్ల లబ్ధిదారులు

### డబుల్‌బెడ్‌రూం డ్రాలను

## అడ్డుకుంటాం : సిపిఐ పార్టీ

**హుస్నాబాద్, ఫిబ్రవరి15, ప్రభాతవార్త :** హుస్నాబాద్ పట్టణంలో మొదటి జాబితాలో చోటు సంపాదించుకున్న అసర్హులతో పాటు రెండవ జాబితాలో స్థానం పొందిన అనరుహలను నిర్ధారించేందుకు గురువారం మండల పరిషత్ కార్యాలయంలో తీయనున్న డ్రాను అరుహలైన పేదల పక్షాన పోరాటం చేస్తున్న సిపిఐ పార్టీ డ్రాను ఖచ్చితంగా అడ్డుకుని తీరుతుందని సిపిఐ రాష్ట్రసమితిసభ్యులు గడిపె మల్లేష్ ఆధ్వర్యంలో పేదలు ఆందోళన నిర్వహించి మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ విషయంపై గడిపె మల్లేష్ మాట్లాడుతూ డబుల్‌బెడ్‌రూంల ఇళ్ళ కేటాయింపు విషయంలో నిజమైన అర్హులకు మున్సిపల్ పాలకవర్గం అన్యాయం తలపెడుతోందని ఆయన దుయ్యబట్టారు. ఈ అన్యాయంపై తక్షణమే స్థానిక శాసనసభ్యులు వొడితెల సతీష్‌కుమార్ కల్పించుకుని జిల్లా కలెక్టర్‌తో దృష్టికి తీసుకువెళ్ళి డ్రాను ఆపివేయించి రీ సర్వే నిర్వహించాలని ఆయన డమాండ్ చేశారు. లేనిపక్షంలో సిపిఐ పేదల పక్షాన డ్రాను అడ్డుకోవడం జరుగుతుందని మెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఐ జిలాల కౌన్సిల్‌సభ్యులు అయిలేని సంజీవరెడ్డి, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు రాజ్‌కుమార్, తెలంగాణ రైతు సంఘం మండల సహాయకార్యదర్శి జంగ విజయ, పట్టణ కార్యదర్శి ఏలూరి స్వాతి, మహిళా సమాఖ్యానాయకురాలు పెద్ది నిర్మల, రాయిళ్ళ శోభ, పెద్దపల్లి నర్సవ్వ, మంద గణేశ్వరి, రాయికుంట శంకర్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

**డబుల్‌ఇండ్ల అవకతవకలపై రీసర్వే నిర్వహంచాలి**

**వైఎస్సార్‌సిపి తెలంగాణ నాయకులు**

హుస్నాబాద్ పట్టణంలోని డబుల్‌బెడ్‌రూం ఇళ్ళ ఎంపిక వ్యవహారంపై తక్షణమే విచారణ జరిపి రీ సర్వే చేయించాలని డిమాండ్ చేస్తూ హుస్నాబాద్ ఆర్‌డివో కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ రాముకు వైఎస్సా ర్‌సిపి తెలంగాణ హుస్నాబాద్ కోఆర్డినేటర్ అయిలేని మల్లిఖార్జునరెడ్డి వినతిపత్రం సమర్పించారు. రీ సర్వేను నిర్వహించని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బదుగు రమేష్, యూత్ నాయకులు గట్టు సాయి, రాగుల రాము, సుంకరి శ్రీను, గూడ భాస్కర్‌రెడ్డి, బింగి మల్లేశం, రజాక్, మల్లేశం పాల్గొన్నారు.

### సిద్దిపేట నాడు ఉద్యమానికి ..

# నేడు అభివృద్ధికి మార్గదర్శకం

**రాష్ట్ర ఆర్థిఖ, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు**



ఇందిరమ్మ కాలనీలో బస్తీ దవాఖాన ప్రారంభం సందర్భంగా కర పత్రం విడుదల చేస్తున్న మంత్రి హరీష్‌రావు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** సిద్దిపేట నాడు ఉద్యమానికి నేడు అభివృద్ధికి మార్గదర్శకం అని ప్రజలే నా బలం నా శక్తి అని రాష్ట్ర అర్థిఖ, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని నీలకంఠేశ్వర అలయ ప్రా ంగణంలో నిర్మించిన ధాన్య మందిరాన్ని బుధవారం అయన ప్రారంభించి మాట్లాడారు. సిద్దిపేట రాష్ట్రానికే అదర్శకంగా నిలుస్తుందన్నారు. నీలకంఠ సమాజానికి అవసరమైన సేవలు అందించడానికి ఎప్పటికి సిద్దంగా ఉంటానని తెలిపారు. ప్రతి రోజు యోగా, ప్రాణాయామం, వాకింగ్ చేస్తే 90 శాతం రోగాలకు దూరంగా ఉండొచ్చని ప్రతి ఒక్కరూ మోగా అలవాటు చేసుకోవాలన్నారు. రంగనాయకసాగర్‌ను రూ. 100 కోట్లతో అభివృద్ధి చేయడం జరుగుతుందని దేశంలోనే అద్భుతమైన డెస్టినేషన్ ప్రాంతంగ అభివృద్ధి చెందుతుందన్నారు. అగస్టులో సిద్దిపేటకు రైలు కూత రాబోతుందన్నారు. నాడు గుక్కెడు నీళ్లు లేని సిద్దిపేట నేడు ఇతర ప్రాంతాలకు సాగు, తాగు నీరు ఇచ్చే ప్రాంతంగా మారిందన్నారు.

**పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించడానికే బస్తీ దవాఖానలు**

పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం బస్తీ దవాఖానాలు ఏర్పాటు చేస్తుందని రాష్ట్ర అర్థిక, అరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. జిల్లా కేం ద్రంలోని ఇందిరమ్మ కాలనీలో ఏర్పాటు చేసిన బస్తీ దవాఖానను జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటి రోజాశర్మ, జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్‌లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అరోగ్య తెలంగాణే లక్ష్యంగా సిఎం కెసిఆర్ నాయకత్వంలో ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. రాబోయే రోజుల్లో వైద్య రంగాన్ని మరింత బలోపేతం చేయడం జరుగుతుందన్నారు. బస్తీ దవాఖానాలు పేద ప్రజల దోస్తీ దవాఖానలుగా మారుతున్నాయన్నారు. బస్తీ దవాఖానల్లో తర్వలోనే 137 రకాల వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు. బస్తీ దవాఖానలో 158 రకాల మందులు, 57 రకాల వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. సిద్దిపేటలో ఇప్పటికే 4 బస్తీ దవాఖాలను ఏర్పాటు చేసుకున్నామని త్వరలోనే మరో బస్తీ దవాఖాన ప్రారంభించడం జరుగుతుందన్నారు. జిల్లా పరిషత్ చైర్మన్ రోజాశర్మ, జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు కడవెర్గు మంజుల రాజనర్సు, జంగిటి కనకరాజు, డాక్టర్ కాశీనాథ్, మచ్చ వేణుగోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు బార ఇయిమామ్ చౌరస్తాలోని ముదిరాజ్ సంఘ భవనంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని మంత్రి హరీష్‌రావు సందరి ంచారు. జాగ్రత్తగా కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి రీడింగ్ కంటి అద్దాలను వెంటనే అందించాలన్నారు. కంటి అసుపత్రి అవసరం ఉన్న వారిని ప్రజాప్రతినిధులు ఎల్వీ ప్రసాద్ కంటి అసుపత్రికి తీసుకెళ్లి కంటి అపరేషన్‌లు చేయించాలన్నారు.

**రాష్టంలో అకలి కేకలు లేవు**

జిల్లా కేంద్రంలోని 17వ వార్డు నెహ్రూ పార్కు సమీపంలో నిర్మించ తలపెట్టిన కార్మిక సంఘ భవన నిర్మాణానికి మంత్రి తన్నీరు హరీష్‌రావు శంకుస్థాపన చేశారు. 2వ వార్డులో కెమిస్ట్ భవన్ నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాష్ట్రంలో అకలి కేకలు లేవన్నారు. దక్షణ భారతదేశం మొత్తం తిండి పెట్టే విధంగా రాష్టంలో వ్యవసాయం అభివృద్ధి చెందిందన్నారు. జెనరేటర్లతో పని లేకుండా నిరంతరం విద్యుత్ అందిస్తున్నామన్నారు. తెలంగాణ ఉద్యమంలో డ్రగ్గిస్టులు సైతం పాల్గొన్నారని తెలిపారు.

## కలెక్టరేట్ భనవ నిర్మాణ పనులను మార్చి 10 నాటికి పూర్తి చేయాలి

**ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి అధికారులకు సూచన**



నూతన కలెక్టరేట్ భనవ నిర్మాణ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి, కలెక్టర్ రాజర్షిషా

**మెదక్ అర్బన్, ఫిబ్రవరి15 ప్రభాతవార్త:** నూతన కలెక్టరేట్ భనవ నిర్మాణ పనులు మార్చి 10 నాటికి పూర్తి చేయాలని మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి ఇంజనీరింగ్ అధికారులకు, ఏజెన్సీలకు సూచించారు. బుధవారం జిల్లా కలెక్టర్ రాజర్షిషా, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రతిమసింగ్, జిల్లా పరిషద్ వైస్ చైర్ పర్సన్ లావణ్యరెడ్డిల, మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, సంబంధిత అధికారులతో కలిసి ఔరంగాబాద్‌లో నిర్మిస్తున్న ఐడీవోసీ భవన నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 33 ఎకరాల సువిశాలమైన ప్రాంతంలో 59 కోట్ల వ్యయంతో ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్ భవనం నిర్మిస్తున్నామని, మార్చి రెండవ వారంలోగా పనులు పూర్తయ్యేలా చూడాలన్నారు. అధిక సంఖ్యలో కూలీలను పెట్టి వివిధ దశలలో మిగిలిపోయిన చిన్న చిన్న నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. సీసీ రోడ్డును రెసిడెన్షియల్ క్వార్టర్స్ వరకకు పొడగించాలని, అందుకు అవసరమైన నిధులకు చర్యలు తీసుకుంటామని అన్నారు. భవన సముదాయంలో చక్కటి లాన్ ఏర్పాటు చేసి, డ్రిప్‌సిస్టం ద్వారా వాటి నిర్వహణ కొనసాగిస్తూ ఆహ్లాద వాతావరణం కల్పించాలని ఉద్యాన శాఖాధికారికి సూచించారు. పల్లె ప్రకృతి వనం ఏర్పాటు చేసి వేప, రవి వంటి నీడను ఇచ్చే చెట్లతో పాటు పూలమొక్కలు పెంచాలని జిల్లా అటవీ అధికారికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బీ ఎస్ఈ వసంతనాయర్, డిప్యూటీ ఈఈ వెంకటేశం, ఏజెన్సీ నిర్వాహకులు రమేష్, చాబ్రా, డీఎఫ్‌వో రవిప్రసాద్, ఉద్యన శాఖాధికారి నర్సయ్య, మున్సిపల్ కమీషనర్ జానకిరామ్‌సాగర్, ఆర్డీవో సాయిరాం, తహాశీల్దార్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కేతకి జాతర ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి

**భక్తులకు అసౌకర్యం కల్గకుండా చూడాలి**

**అదనపు కలెక్టర్ వీరారెడ్డి అధికారులకు సూచన**



జాతర ఉత్సవాలపై అధికారులకు సూచనలు చేస్తున్న అదనపు కలెక్టర్ వీరారెడ్డి

**ఝరాసంగం, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఝరాసంగంలోని శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి వారి ఆలయంలో మహాశివరాత్రి పర్వదినాలను పురష్కరించుకుని నిర్వహించే జాతర ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని, ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కల్గకుండా ఏర్పాటు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి సూచించారు. బుధవారం జాయింట్ కలెక్టర్ వీరారెడ్డి ఆలయానికి చేరకుని స్వామి వారిని దర్శించుకుని ఆయా శాఖల అధికారులతో జాతర ఉత్సవాలపై చర్చించారు. జాతరను పురష్కరించుకుని జిల్లాతో పాటు కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో దైవదర్శనానికి వస్తూ ఉంటారని, భక్తులకు దర్శనానికి ఇబ్బందులు కల్గకుండా చూడాలని సూచించారు. ఆలయ పరిసరాల్లో చెత్తా చెదారం లేకుండా పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యుత్, తాగునీటి సమస్యలు ఉత్పన్నం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

**శ్రీ కేతకిలో నవాహ్నిక బ్రహ్మోత్సవాలు**

పార్వతీ దేవి సమేతంగా కొలువున్న శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి వారి ఆలయంలో ఈ నెల 17వ తారీఖు నుంచి మహాశివరాత్రి నవహ్నిక బ్రహ్మోత్సవాలను నిర్వహించేందుకు తగు ఏర్పాట్లు పూర్తి చేస్తున్నారు. 17న శేష వాహన సేవ, 18న మహాశివరాత్రి, 19న మహారుద్రాభిషేకం, నంది వాహన సేవ, 20న ఉదయం 4.30 గంటలకు అగ్ని గుండము, 5.30 గంటలకు కళ్యాణోత్సవం, రాత్రి 10.30 గంటలకు రథోత్సవము, 23న లక్ష బిల్వార్చన, అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తారని ఆలయ కమిటి చైర్మన్ నీల వెంకటేశం, ఆలయ ఇఓ శశిధర్‌లు తెలిపారు. కార్యక్రమంలో రెవిన్యూ, పోలీసు శాఖ అధికారులు సిఐ వెంకటేశం, ఎస్ఐలు రాజేందర్‌రెడ్డి, ఏడుకొండలు, గ్రామ సర్పంచ్ బొగ్గుల జగదీశ్వర్, ఆలయ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాశివరాత్రి ఉత్సవాలు

**సదాశివపేట, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:** పట్టణ పరిధిలోని శ్రీసంగమేశ్వర ఆలయంలో బుధవారం నుండి మహాశివరాత్రి ఉత్సవాలను ఆలయ పూజరి మోహన్‌రావు, నారాయణరావుల అధ్వర్యంలో స్వామి వారికి అభిషేకం, బిల్వార్చన ప్రత్యేక పూజలు 5గంటల నుండి 7గంటల వరకు అమ్మ శ్రీ పాండురంగారావు రామదాసు అధ్వర్యంలో బ్రహ్మశ్రీ శ్రీ లక్ష్మినారాయణ పండిత్ టిటిడి సంగారెడ్డి శివ మహాత్యం పురాణ శ్రవణం, రాత్రి 9గంటల నుండి 12గంటల వరకు బ్రహ్మశ్రీ మోహన్‌రావు ఆలయ పూజారి అధ్వర్యంలో భజన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కమిటి భక్త బృందం కౌన్సిలర్ ఆకుల శివకుమార్, చిన్న శివకుమార్, ముంగి మల్లేశం, రాచన్నగురుస్వామి, సుధాకర్‌స్వామి తదితరులు పాల్గొన్నారు.


గుండువాగును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే క్రాంతికిరణ్ తదితరులు

## గుండువాగును పరిశీలించిన అందోల్ ఎమ్మెల్యే

**టేక్మాల్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:** రైతుల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెడుతూ ముందుకు సాగుతుందని అందోల్ ఎమ్మెల్యే క్రాంతికిరణ్ అన్నారు. బుధవారం టేక్మాల్ వచ్చిన సందర్భంగా గుండువాగు కాల్వను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గుండువాగుకాల్వ మరమ్మతు పనులు చేపట్టేందుకుగాను కృషి చేస్తామన్నారు. ఇందుకు నిధులను మంజురు చేయిస్తానని చెప్పారు. గుండువాగు నీళ్లను గొలుసుకట్టు విధానం ద్వారా ప్రతి చెరువుకు నీళ్లను అందించి భూములను సస్యశ్యామలం చేస్తామని తెలిపారు. అనంతరం రైతులతో కలిసి మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వీరప్ప, ప్రధాన కార్యదర్శి అవినాష్, నాయకులు భాస్కర్, రవి, సలీం, సర్పంచ్‌లు యాదయ్య, శ్రీనివాస్, సత్యనారాయ తదితరులు ఉన్నారు.

## సైకత లింగార్చన మహోత్సవంలో భక్తులు పాల్గొనాలి


భక్తులకు కరపత్రాలను పంపిణీ చేసిన శ్రీమహేశ్వర్‌శర్మ సిద్ధాంతి

**పెద్దశంకరంపేట, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:** మహా శివరాత్రి పర్వదినం పురస్కరించుకుని జరిగే సైకత లింగార్చన మహోత్సవం కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతంచేయాలని ఫసల్వాది జ్యోతిర్వాస్తు విద్యాపీఠం వ్యవస్థాపకులు శ్రీమహేశ్వర్‌శర్మ సిద్ధాంతి అన్నారు. బుధవారం స్థానిక ఆర్య వైశ్య కమ్యూనిటీ హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ శివరాత్రి పర్వదినం సందర్భంగా విద్యాపీఠంలో 388 రకాల 18 కోట్ల దివ్య ఔషదీపత్రాలతో 320 టన్నుల ఇసుకతో 233 అంగులాల (19.5 అడుగులు) ఎత్తుతో కలిగిన ప్రపంచంలోనే అతిపెద్దదైన సైకత లింగంను విద్యాపీఠంలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతిఒక్కరూ స్వామివారిని దర్శించుకొని అభిషేకాలు చేయాలన్నారు. విద్యాపీఠం ఏర్పాటై 19 సంవత్సరాలు గడుస్తున్న సంధర్భంగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. అంతకు ముందు స్వామి వారికి మహిళలు మంగళహారతులతో ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామివారు భక్తులకు కరపత్రాలు పంపిణీ చేశారు. శివరాత్రి రోజున ప్రతి ఒక్కరూ ఆశ్రమానికి వచ్చి సైకత లింగేశ్వరుడిని దర్శించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల, పట్టణ ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు బొద్ల ప్రకాశం, దాదిగారి గంగాధర్, పట్టణ ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు కందుకూరి రవీందర్, వైస్ ఎంపీపీ లక్ష్మీ రమేష్, సభ్యులు నర్సింలు, రవీందర్, సిద్ధు, శ్రీనివాస్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లన్న జాతరకు హాజరుకావాలని ఎమ్మెల్యేకు ఆహ్వానం


ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రికను అందజేసిన యాదవ సంఘం సభ్యులు

**మెదక్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:** శివ్వంపేట మండలం పెద్దగొట్టిముక్కల గ్రామ పంచాయతీ పరిధిలోని శ్రీమల్లికార్జున స్వామి జాతర ఉత్సవాలకు హాజరుకావాలని దేవస్థానం ఉత్సవ కమిటీ యాదవ సంఘం ఆధ్వర్యంలో బుధవారం నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతా లక్ష్మారెడ్డిలకు ఆహ్వానపత్రికలు అందజేయడం జరిగింది. ఉత్సవాలకు ఎంపీపీ అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ, జెడ్పీటీసీ సభ్యులు పబ్బా మహేష్‌గుప్త, గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంనరదాగౌడ్, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్, పీఏసీఎస్ చైర్మన్ వెంకట్రామిరెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ గొర్రె వెంకట్‌రెడ్డి, ఎంపీపీ ఉపాధ్యక్షులు రమాకాంత్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు రమణాగౌడ్, సర్పంచుల ఫోరం అధ్యక్షులు లావణ్య మాధవరెడ్డి తదితరులు హాజరవుతారని వారు తెలిపారు. 19వ తేదీన గంగబోనాలు, 20న మల్లన్న స్వామి కళ్యాణోత్సవం, అగ్నిగుండాలు, బండ్ల బోనాలు, 21వ తేదీన నాగవెల్లి, 22వ తేదీన శ్రీ రేణుక ఎల్లమ్మకు బోనాలు సమర్పించనున్నట్లు వారు తెలిపారు.

## శాసన మండలి డిప్యూటీ చైర్మన్‌ను కలిసిన జిల్లా నేతలు


బండ ప్రకాష్‌ను సన్మానిస్తున్న మెదక్ జిల్లా ముదిరాజ్ సంఘం నేతలు

**మెదక్ మున్సిపాలిటీ, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:** శాసన మండలి డిప్యూటీ చైర్మన్‌గా ఎన్నికైన సందర్భంగా తెలంగాణ ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు, ఎమ్మెల్సీ డాక్టర్ బండ ప్రకాష్ ముదిరాజ్‌ను బుధవారం మెదక్ జిల్లా ముదిరాజ్ సంఘం నేతలు హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే క్వార్టర్స్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బండ ప్రకాష్‌ను శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మెదక్ జిల్లా ముదిరాజ మహాసభ అధ్యక్షులు రామకృష్ణయ్య, ముదిరాజ్ రాష్ట్ర కార్య దర్శి అక్షయ్‌కుమార్, మత్స్యశాఖ డైరెక్టర్ రాజయ్య, మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాలకృష్ణ, జిల్లా నాయకులు ఎల్లాపూర్ మల్లేష్, సంతోష్, దామరచెరువు ఎంపీటీసీ శేఖర్‌రావు, సురేష్‌నాయక్ పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు అండగా బిఆర్ఎస్ : మోహన్‌రెడ్డి

**రాయపోల్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:** బాధిత కుటుంబాలకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని దుబ్బాక నియోజకవర్గ నేత మామిడి మోహన్ రెడ్డి అన్నారు. బుధవారం రాయపోల్ మండలం ముంగాజిపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త మద్దూరి స్వామి, శ్యామల కుమార్తె రేవతి వివాహానికి పుస్తెలు, మట్టెలను అందజేసారు. అనంతరం ఎల్కల్, బేగంపేట గ్రామాల్లో ఇటీవల మృతిచెందిన తొర్రి యాదగిరి, ఇంటినుక పెంటయ్య, బ్యాగరి స్వామి, బేగంపేట గ్రామానికి చెందిన కొప్పు సత్తయ్య కుటుంబాలను పరామర్శించి ఆర్థికసహాయం అందజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్యకర్తల కుటుంబాలకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ లింగాయపల్లి యాదగిరి,వైస్ ఎంపీపీ రాజిరెడ్డి, మాజి మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గుప్తా, సర్పంచ్‌లు రామోల్ల స్వామి, మద్ద ప్రవీణ్,నాయకులు తీగుళ్ల లచ్చయ్య,స్వామి, కుమార్, మంజూర్, ఆంజనేయులు, శ్రీనివాస్ చారి, మురళి, స్వామి, నర్సింలు, ప్రవీణ్, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న హరికృష్ణ, పబ్బా మహేష్‌గుప్త


రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న గిరిజన సంక్షేమ నాయకులు

# ఆదర్శప్రాయుడు సంత్ సేవాలాల్ మహారాజ్

**మెదక్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:** అన్నివర్గాలకు సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ ఆదర్శప్రాయుడని శివ్వంపేట ఎంపీపీ అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ, జెడ్పీటీసీ పబ్బా మహేష్ గుప్త అన్నారు. సంత్ సేవాలాల్ 284వ జయంతి సందర్భంగా శివ్వంపేటలో గిరిజనసంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సోమవారం ప్రత్యేక సదస్సు నిర్వహించారు.అంతకుముందు అన్ని గ్రామాల నుండి ర్యాలీగా వందలాదిగా గిరిజనులు శివ్వంపేటకు చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్, తహశీల్దార్ శ్రీనివాసచారి, ఎంపీడీవో నవీన్‌కుమార్, మండల విద్యాధికారి బుచ్చానాయక్,ఎస్ఐ రవికాంత్‌రావు, మండల పార్టీ అధ్యక్షులు రమణాగౌడ్, సర్పంచి శ్రీనివాస్‌గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. గిరిజనుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని ఈ సందర్భంగా వారు అన్నారు. కాగా ర్యాలీగా నర్సాపూర్‌కు వెళ్తున్న గిరిజనులతోపాటు కల్లూరి హరికృష్ణ, పబ్బా మహేష్‌గుప్త, చంద్రాగౌడ్ తదితరులు డ్యాన్స్‌లు చేయడంతో ఈ కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఆవుల రాజిరెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు సుదర్శన్‌గౌడ్, బీజేపీ నాయకులు అశోక్ సాదుల, నారాయణగారి వినోద్‌కుమార్‌లు హాజరై గిరిజనుల అభివృద్ధి కోసం సహకారం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు లున్సావత్ రవినాయక్, ఆత్మ కమిటీ డైరెక్టర్ సూరం చౌహాన్, ఎంపీటీసీ సభ్యులు గోవింద్ నాయక్, దశరథ, బీసీ సెల్ మండల అధ్యక్షులు ఉసిరికపల్లి శ్రీనివాస్‌గౌడ్, నాయకులు కృష్ణారావు, సర్పంచులు దేవావత్ రామ్‌సింగ్, చెన్నా నాయక్, సోని రవినాయక్, జిల్లా రైతు సమన్వయ సమితి డైరెక్టర్ బానోత్ రవినాయక్, హరిజా నాయక్, భాస్కర్ నాయక్ పాల్గొన్నారు.

### రోగులకు పండ్ల పంపిణీ

మెదక్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త: గిరిజనులకు ఆరాధ్య దైవమైన సద్గురు శ్రీసంత్ సేవాలాల్ మహారాజ్ 284వ జయంతి సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు లున్సావత్ రవినాయక్, ఆత్మకమిటీ డైరెక్టర్ సూరం చౌహాన్ ఆధ్వర్యంలో శివ్వంపేటలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. గిరిజనులు సేవాలాల్ మహారాజ్‌కు జై అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీగా వెళ్లి అన్నివర్గాల ప్రజానికానికి శుభాకాంక్షలు తెలిపారు. ఆకలి ఉన్నవారికి అన్నం పెట్టాలి, దాహం వేసిన వారికి నీళ్ల ఇవ్వాలి, దారితప్పిన వారికి దారి చూపించాలనే సంకల్పం ఉన్న వ్యక్తి సేవాలాల్ మహారాజ్ అని సూర్యం చౌహాన్, లున్సావత్ రవినాయక్ మాట్లాడుతూ అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యులు సాయిసౌమ్య, సంధ్య, ఎంపీటీసీ సభ్యులు గోవింద్ నాయక్, హరిజా నాయక్, ధనావత్ ధన్యా నాయక్, సుక్రు నాయక్ గేమ్‌సింగ్ నాయక్, ఈశ్వర్ నాయక్, భాస్కర్ నాయక్, కిషన్ నాయక్, సాలిరాం నాయక్, బీజేపీ నాయకులు అశోక్ సాదుల పాల్గొన్నారు.


నూతన కార్యవర్గాలను అభినందిస్తున్న కొండ దేవయ్య

## మున్నూరు కాపులు ఐక్యతతో ముందుకు సాగాలి

**మెదక్ అర్బన్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:** ఐక్యమత్యంతో ముందుకు సాగితే తమ హక్కులను సాధించుకోవచ్చని మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య పేర్కొన్నారు. బుధవారం మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన బట్టి ఉదయ్ కుమార్, యువక మండలి జిల్లా కన్వీనర్ బోనగిరి చంద్రశేఖర్, పట్టణ సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన కొంగటి గట్టేష్‌లను ఆయన సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్నూరు కాపులంతా రానున్న రోజుల్లో ఐక్యంగా సంఘటితం కావాల్సిన అవసరం ఉందన్నారు. సంఘం పట్ల సభ్యులు బాధ్యతతో ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ కోఆర్డినేటర్ వీర్‌కుమార్, జర్నలిస్టు ఫోరం సంగారెడ్డి జిల్లా కన్వీనర్ పరశురాం, మెదక్ జిల్లా ఫోరం సభ్యులు ప్రశాంత్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఉచితంగా ఆరోగ్య పానీయం

**మర్కుక్, ఫిబ్రవరి 15 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని అంగడికిష్టాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న ప్రతి విద్యార్థికి ప్రతిరోజు ఉదయం రాగి తృణధాన్యాలతో తయారుచేసిన ఆరోగ్య పానీయంను ఉచితంగా అందించడం జరుగుతుందని శ్రీసత్యసాయి అన్నపూర్ణ ట్రస్ట్ సభ్యులు రాంప్రసాద్ తెలిపారు. బుధవారం పాఠశాలలో ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ దుద్దెడ లక్ష్మి రాములుగౌడ్, ఎంపిటిసి గోలి నరేందర్‌లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఓంకార్ రాధాకృష్ణతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు అందించే ఈ ఆరోగ్య పానీయంలో కార్బో హైడ్రేట్లు, ఫైబర్‌లు, కొవ్వులు, ప్రొటీన్‌లు వంటి స్థూల పోషకాలను కలిగి ఉంటాయన్నారు. విటమిన్లు, ఖనిజాలు వంటి ముఖ్యమైన సూక్ష్మపోషకాలను కూడా కలిగి ఉండడం వల్ల విద్యార్థుల గుండె ఆరోగ్యాన్ని ప్రోత్సహించడానికి కొలెస్ట్రాల్, సోడియం తక్కువ స్థాయిలను కలిగి ఉంటుందన్నారు. విద్యార్థులకు ప్రతిరోజు రాగి జావ అందించడానికి అవసరమైన గ్లాసులను ప్లాస్టిక్‌కు బదులుగా స్టీల్ గ్లాసులను పంపిణీ చేయడానికి ముందుకు వచ్చిన దాత ముంద్రాతి బాల్‌రెడ్డిని గ్రామ సర్పంచ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో యాజమాన్య కమిటీ చైర్మన్ బాల్‌రెడ్డి, స్టార్ యూత్ అసోసియేషన్ సభ్యులు, ఉపాధ్యాయులు రామకృష్ణారెడ్డి, ఉపసర్పంచ్ కొండల్‌రెడ్డి, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు బాల్‌రెడ్డి, నాయకులు కనకయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**కోహెడ, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త :** 'కంటి వెలుగు'ను ప్రతి ఒక్కరూ సద్వినియోగంచేసుకోవాలని సర్పంచ్ పెర్యాల నవ్యదేవేందర్‌రావు అన్నారు. కోహెడలో అమె బుధవారం కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు కంటివెలుగు ఎంతో మేలు చేస్తుందన్నారు. కంటి చికిత్సల అనంతరం అవసరం ఉన్న వారికి వెంటనే కంటి అద్దాలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఫాక్స్ చైర్మన్ పెర్యాల దేవేందర్‌రావు, ఎంపిడిఓ మధుసూదన్, డాక్టర్ ప్రతిభ, అప్తాలజీ శ్యామ్, డీఈవో ప్రశాంత్, కో-అప్షన్ సభ్యులు అబ్దుల్‌ఖాదిర్, వార్డు సభ్యులు వెంకటస్వామి, జగన్, శివ, కవిత, అశ్విని, రాజవ్వ, వెంకటేష్, స్వరూప, కార్యదర్శులు రఫీ, దేవేందర్, ఎఎన్ఎంలు మంజుల, సంగీత, జ్యోతి, అయాలు, సీఎలు, అశా కార్యకర్తలు , బిల్ కలెక్టర్ రహీమ్, కారోబార్ అనిల్, ఐకెపి సీసీ రమేష్, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్ పెర్యాల నవ్య దేవేందర్‌రావు


మంత్రి హరీష్‌రావుకు ఆహ్వానపత్రిక అందజేస్తున్న శివాజీ యూత్ సభ్యులు

## శివాజీ విగ్రహావిష్కరణకు రావాలని మంత్రికి ఆహ్వానం

**జగదేవ్‌పూర్, ఫిబ్రవరి 15 (ప్రభాతవార్త):** మండలకేంద్రంలో ఈనెల 19వ తేదీన శివాజీ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శివాజీ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి హాజరుకావాలని మంత్రి తన్నీరు హరీష్‌రావును బుధవారం శివాజీ యూత్ సభ్యులు బిఆర్ఎస్ నాయకులతో కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా శివాజీ యూత్ సభ్యులు మాట్లాడుతూ మంత్రి హరీష్‌రావు సానుకూలంగా స్పందించారని తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో ములుగు డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ గుండా రంగారెడ్డి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పనగట్ల శ్రీనివాస్‌గౌడ్, జగదేవ్‌పూర్ గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షుడు బుద్ద నాగరాజు, కొండపోచమ్మ ఆలయ డైరెక్టర్ కుమ్మరి కనకయ్య, శివాజీ యూత్ సభ్యులు తదితరులు ఉన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**జగదేవ్‌పూర్, ఫిబ్రవరి 15 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన వడ్లకొండ ధర్మయ్య అనారోగ్యంతో మృతిచెందగా విషయం తెలుసుకున్న రజక సంఘం మండల అధ్యక్షుడు రాచమల్ల ఎల్లేశ్ సంఘం సభ్యులతో కలిసి అతడి కుటుంబాన్ని పరామర్శించి రూ.5 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రజక సంఘం కుటుంబాలకు తమవంతు సహాయాన్ని అందిస్తూ అండగా నిలుస్తామన్నారు. కార్యక్రమంలో మండల రజక సంఘం గౌరవ అధ్యక్షుడు అక్కారం నర్సింలు, ఉపాధ్యక్షుడు రాచకొండ యాదగిరి, వడ్లకొండ శ్రీనివాస్,ఎడపల్లి వెంకటయ్య, కోశాధికారి రాచకొండ బాల్‌నర్సయ్య, సంయుక్త కార్యదర్శులు అక్కరాజు కనకయ్య, రాజయ్య, కరుణాకర్, రవి, రాచమల్ల పాండు, కిష్టయ్య, వెంకటయ్య, మహేష్, వినయ్‌కుమార్, రాచమల్ల నర్సింలు పాల్గొన్నారు.

## జాతీయ పోటీలకు మెదక్ జిల్లా క్రీడాకారుల ఎంపిక

**మిరుదొడ్డి, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త :** మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్‌లో ఈనెల 16నుంచి 20 వరకు నిర్వహించే 41వ జాతీయ సబ్ జూనియర్ బాల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ పోటీలకు మెదక్ జిల్లా క్రీడాకారులు ఎంపికైనట్లు ఉమ్మడి మెదక్ జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పి.వి. రమణ, వర్కింగ్ ప్రెసిడెంట్ జి.బైరయ్యలు తెలిపారు. బాలుర జట్టుకు వేముల సిద్దార్థ(మాడల్ స్కూల్ మిరుదొడ్డి), బాలికల జట్టుకు జె.గాయత్రి, బి.రాధిక(శ్రీవాణి విద్యానికేతన్ స్కూల్ ఓల్డ్ ఎంఐజి) నుంచి ఎంపికైనట్లు వివరించారు.

## పట్టణంలో 'పోతులూరి' శోభాయాత్ర

**హుస్నాబాద్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త :** భూత భవిష్యత్తు వర్తమాన కాలజ్ఞాని శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేం ద్రస్వామి-గోవిందమాంబ కళ్యాణ మహోత్సవానికి సంబంధించి పట్టణంలో బుధవారం శోభాయాత్ర నిర్వహించారు.ఈ సందర్భంగా ఆల్‌ఇండియా విశ్వకర్మ పరిషత్తు జాతీయ ప్రధాన కారయదర్శి కందారపు రమేశాచార్యులు మాట్లాడుతూ ఈ నెల 18న పోతులూరి కళ్యాణమహోత్సవం కార్యక్రమం సందర్భంగా సమీపంలోని అక్కన్నపేట మండలం రేగొంగ గ్రామంలో నిర్వహించడం జరుగుతుందని దీనికి భక్తులు అధికసంఖ్యలో విచ్చేసి స్వామికృపను పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రేగొండ ఆలయ నిర్వహకులు ఎడల రాములు,పోలోజు సదానందంచారి,అనుహోజు వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.


పట్టణంలో పోతులూరి శోభాయాత్ర కార్యక్రమం దృశ్యం

# రైతు ఆత్మహత్యలపై కెసిఆర్‌వి కుట్రపూరిత వైఖరి

**మాజీ ఎంపిపి, కాంగ్రెస్ నేత వినోదఅమృత్‌రావు**

**పాపన్నపేట, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:** రైతుల ఆత్మహత్యలపై సిఎం కెసిఆర్ దుర్మార్గమైన వైఖరిని అవలంబిస్తున్నారని మాజీ ఎంపిపి అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు వినోద అమృతరావు ఆందోళన వ్యక్తం చేశారు. మండలంలోని కుర్తివాడ గ్రామంలో రైతు ఆత్మహత్యచేసుకున్న కుటుంబాన్ని ఆమె పరామర్శించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ శాసనసభ సమావేశాల్లో మెదక్ నియోజకవర్గంలో జరిగిన రైతు ఆత్మహత్యలపై చర్చించకపోవడం శోచనీయమన్నారు. రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే రైతు బీమాతో ఆత్మహత్యకు పరిహారంగా పేర్కొనడం విడ్డూరంగా ఉందని దుయ్యబట్టారు. రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే పోలీసుఠాణాలోని ఎఫ్ఐఆర్ ఆధారంగా వ్యవసాయ రెవిన్యూ పోలీసు శాఖలతో విచారణ జరిపించి పరిహారం అందించాల్సి ఉంటుందని, అలా ప్రభుత్వం చేయడం లేదని విచారం వ్యక్తం చేశారు.


రైతు కుటుంబానికి ఆర్థిక సహాయం అందచేస్తున్న మాజీ ఎంపిపి వినోద్ అమృత్‌రావు

**రైతు ఆత్మహత్యపై హైకోర్టును ఆశ్రయిస్తాం...**

కుర్తివాడలో జరిగిన రైతు ఆత్మహత్య ఉదంతంపై ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ హైకోర్టును ఆశ్రయించనున్నట్లు కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. హైకోర్టు షధర్మాసనంలో అనేక రైతు ఆత్మహత్య పరిహార కేసులు ఉన్నాయని, అందులో కుర్తివాడ రైతు ఉదంతాన్ని ఇంప్లీడ్ చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. రైతు కుటుంబానికి 10వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందచేశారు.

ఈ కార్య క్రమంలో కుర్తివాడ గ్రామానికి చెందిన శ్రీధర్, బలవంతరావు, చంద్రశేఖర్, జగన్‌రెడ్డి, నాగరాజు, జాకీర్, ఆయాగ్రామాల కాంగ్రెస్ నాయకులు, కార్య కర్తలు పంతులు భూమయ్య, అఫ్సర్, మల్లేష్, రఘు, రాజశేఖర్‌రెడ్డి, నాని,సుబ్బారావు, దుర్గయ్య, ఈశ్వరప్ప, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న గడ్డం శ్రీనివాస్

## కెసిఆర్ నిరంకుశ పాలనకు చరమగీతం పాడాలి

*-బిజెపి జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్*

**పెద్దశంకరంపేట, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:** కేసీఆర్ నిరంకుశ పాలనకు చరమగీతం పాడాలని బీజేపీ మెదక్ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని బూర్గుపల్లి, కోలపల్లి గ్రామాల్లో నిర్వహించిన స్ట్రీట్ కార్నర్ సమావేశంలో నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే విజయపాల్‌రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కేసీఆర్ పాలనలో అప్పులుతప్ప అభివృద్ధి శూన్యమన్నారు. తొమ్మిదేళ్ల కేసీఆర్ పాలనలో ప్రజలకు ఒరగబెట్టిందేమి లేదన్నారు. నిరుద్యోగులు, రైతులు, విద్యార్థులు ఇలా అన్ని వర్గాల ప్రజలను కేసీఆర్ మోసం చేశారని విమర్శించారు. టీఆర్ఎస్ పేరుతో తెలంగాణ దోచుకున్న కల్వకుంట్ల కుటుంబం ఇప్పుడు బీఆర్ఎస్ పేరుతో దేశాన్ని దోచుకోవడానికి కుట్రలు చేస్తుందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను కార్యకర్తలు ప్రజలకు వివరించాలని సూచించారు. ఎన్నికలు ఎప్పుడొచ్చినా తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు కోణం విఠల్, మండల పరిశీలకులు పత్రి రామకృష్ణ, నాయకులు శ్రావణ్, దమ్ము సాయిలు, కుమార్, కృష్ణ, విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎనగండ్లలో బిజెపి స్ట్రీట్ కార్నర్


మాట్లాడుతున్న బీజేపీ నాయకులు సుభాష్‌గౌడ్

**కొల్చారం, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఎనగండ్ల గ్రామంలో మంగళవారం రాత్రి శక్తి కేంద్రం ఇంచార్జి రెడ్డిగారి సిద్ధిరామిరెడ్డి ఆధ్వర్యంలో ప్రజల గోస.. ప్రజల భరోసా కార్నర్ మీటింగ్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మెదక్ జిల్లా బీజేపీ నాయకులు, అడ్వకేట్ సుభాష్‌గౌడ్ ముఖ్య అతిథిగా విచ్చేసి కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు, బీఆర్ఎస్ ప్రభుత్వ అరాచక పాలన గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ జిల్లా అధ్యక్షులు పాపగారి రమేష్‌గౌడ్, నర్సాపూర్ అసెంబ్లీ కన్వీనర్ వాల్దాస్ మల్లేష్‌గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు పాతూరి దయాకర్‌గౌడ్, బూత్ అధ్యక్షులు శివప్రసాద్, సూర్యప్రకాష్‌రెడ్డి, జనార్ధన్‌గౌడ్, వెంకట్, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు దుర్గయ్య, మండల యువ మోర్చా అధ్యక్షులు హరీష్, చంనరదశేఖర్‌రెడ్డి, సత్యనారాయణ, మల్లేశం, సుభాష్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## పేదింటి ఆడపడుచు వివాహానికి పుస్తెలు, మెట్టెల అందజేత

**కొల్చారం, ఫిబ్రవరి15 ప్రభాతవార్త:** మండల పరిధిలోని కోనాపూర్ గ్రామానికి చెందిన ఎర్ర బాబు, సిద్ధమ్మ దంపతుల కుమార్తె మాధురి వివాహానికి బీజేపీ నాయకులు రఘువీరారెడ్డి పుసెలు, మెట్టెలు అందజేశారు. ఆయన తరపున గ్రామశక్తి కేంద్రం ఇంచార్జీ బండి రవి, బీజేపీ నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపీ అధ్యక్షులు పాతూరి దయాకర్‌గౌడ్, దినేష్, కుమార్, శివ తదితరులు పాల్గొన్నారు.

## కొడపాకలో విద్యార్థుల స్వయం పాలన


స్వయం పాలన దినోత్సవాన్ని జరుపుకుంటున్న విద్యార్థులు

**పాపన్నపేట, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:** మండల పరిధిలోని కొడపాక పాఠశాలలో విద్యార్థులు బుధవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఆనందోత్సహాలతో ఘనంగా జరుపుకున్నారు. ప్రధానోపాధ్యాయులుగా శ్రావణి, డిఈఓగా జస్వంత్, ఎంఇఓగా సాయిబాబా, ఉపాధ్యాయులుగా రామశంకర్, గణేష్, భానుప్రియ, ఉదయ్‌లు వ్యవహరించారు. ప్రతిభ చాటిన విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులుగా వ్యవహరించిన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు నవీన్‌కుమార్, ఉపాధ్యాయులు శంకర్‌రెడ్డి, రంగారెడ్డి, దయానందరెడ్డి, ప్రవీణ్‌కుమార్, వేణుగోపాల్, నరసింహులు, దుర్గా ప్రసాద్‌లు అభినందించారు.

## గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట : ఎమ్మెల్యే


సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

**పెద్దశంకరంపేట, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:** గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని గోపని వెంకటాపూర్‌లో ఎస్‌డీఎఫ్ నిధులు రూ.20 లక్షలతో, ఉపాధి హామీ పథకం నిధులు రూ.5 లక్షలతో సీసీ రోడ్డు పనులకు, టెంకటి గ్రామంలో ఎస్‌డీఎఫ్ నిధులు రూ.20 లక్షలు, రూ.5 లక్షల ఉపాధి హామీ నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అదేవిధంగా గోపని వెంకటాపూర్‌లో హైమాస్ట్ లైట్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్‌తోనే గ్రామాల్లో అభివృద్ధి జరుగుతుందన్నారు. అన్ని గ్రామాల్లోనూ మౌలిక వసతులకల్పనకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇప్పటికే గ్రామాల్లో పచ్చదనం పరిశుభ్రత, పల్లె ప్రకృతి వనాలు, వైకుంఠధామాలు, నర్సరీలతో గ్రామాలు అహ్లాదకరంగా మారాయన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ జంగం శ్రీనివాస్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మురళి పంతులు, రైతుబంధు అధ్యక్షులు సురేష్‌గౌడ్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ కోణం సువర్ణ అంజయ్య, సర్పంచులు సుధాకర్, దమ్ము రుక్కుంబాయి, నాయకులు సాయిలు, కోణం రవి, గడ్డం రమేష్ మోహన్, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## అనంతగిరిపల్లిలో ఉచిత పశువైద్య శిబిరం

**వర్గల్, ఫిబ్రవరి 15 (ప్రభాతవార్త):** వర్గల్ మండలం అనంతగిరిపల్లి గ్రామంలో పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో బుధవారం ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా శిబిరంలో 3 పశువులకు గర్భకోశవ్యాధి నివారణ చికిత్సలు, 25 పశువులకు గర్భనిర్ధారణ పరీక్షలు, 18 పశువులకు సాధారణ చికిత్సలు నిర్వహించడంతోపాటు 14 దూడలకు నట్టల నివారణ మందులు వేశారు. ఈ సందర్భంగా ఉమ్మడి మెదక్ జిల్లా డిఎల్‌డిఏ ఈఓ డాక్టర్ రాంజీ మాట్లాడుతూ గోపాలమిత్రలు అందిస్తున్న సేవలను రైతులు ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఏ.సునీతా రమణారెడ్డి, ఎంపిటిసి వెంకటేశ్‌గౌడ్, ఉపసర్పంచ్ బి.కనకరాజ్ యాదవ్, గజ్వేల్ ఏడి డాక్టర్ రమేష్‌బాబు, ఎల్ఎస్ఏ రాజిరెడ్డి, జెవిఓ లక్ష్మణ్, గోపాలమిత్ర సూపర్‌వైజర్ భాస్కర్‌గౌడ్, గోపాలమిత్రలు ఆంజనేయులు, సురేష్, గ్రామ పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.



జాతర ఏర్పాట్లను పరిశీలిస్తున్న హుస్నాబాద్ ఏసిపి వాసాల సతీష్

### పొట్లపల్లి జాతర ఏర్పాట్లను పరిశీలించిన ఎసిపి సతీష్

**హుస్నాబాద్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త :** హుస్నాబాద్ మండలం పొట్లపల్లి గ్రామంలోని స్వయంభూ రాజరాజేశ్వరస్వామి ఆలయంలో శివ రాత్రి జాతరకు సంబంధించిన ఏర్పాట్లపై ఏసిపి వాసాల సతీష్, సిఐ ఎర్రల కిరణ్, ఎస్ఐ తోట మహేష్ సందర్శించి ఏర్పాట్లను పర్యవేక్షిం చారు. ఈ సందర్భంగా భక్తులకు ఇక్కట్లు కాకుండా క్యూలైన్ల ఏర్పాటుతో పాటు విద్యుద్దీకరణ, మంచినీటి సౌకర్యం తదితర అంశాలపై అక్కడి గ్రామస్థులతో చర్చించారు. ఈ కార్య క్రమంలో సర్పంచ్ దేవసాని సుశీల, సిపిఐ నాయకులు మాడిశెట్టి శ్రీధర్, కర్ర రవిందర్‌రెడ్డి నర్సింహారెడ్డి, చంతకింది వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

### శాసన మండలి డిప్యూటీ స్పీకర్‌ను కలిసిన బిఆర్ఎస్ నేతలు



శాసన మండలి డిప్యూటీ స్పీకర్ బండ ప్రకాష్‌కు అభినందనలు తెలుపుతున్న బిఆర్ఎస్ నాయకులు

**మిరుదొడ్డి, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త :** శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్‌ను హైదారాబాద్‌లోని ఆయన స్వగృహంలో బుధవారం బిఆర్ఎస్ మండల నాయకులు గొట్టం రాధాకృష్ణ, గుళ్ల బాగులు, ఐల విద్యాసాగర్, కంది బాబులు మార్యదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలి పారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిఎం కెసిఆర్ ముదిరాజ్‌లకు సముచిత స్థానం కల్పిస్తున్నారని అన్నారు. ముదిరాజ్ బిసి సామాజిక వర్గా నికి చెందిన బండ ప్రకాష్‌ను ఎమ్మెల్సీగా అవకాశం కల్పించి శాసన మండలి డిప్యూటి చైర్మన్‌గా నియమించడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు.

### విద్యుత్ సమస్యలను పరిష్కరించాలి



వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

**బెజ్జంకి, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త :** విద్యుత్ సమస్యలు వలన రైతులు పడుతున్న ఇబ్బందులను గుర్తించి విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరిం చాలని బుధవారం బిజెపి మండల అధ్యక్షులు దోనె అశోక్ అధ్వర్యంలో మండల కేంద్రంలోని విద్యుత్ ఉపకేంద్రం ఎడిని కలిసి వినతిపత్రం అంద జేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు 24 గంటలు ఉచిత విద్యుత్‌ను అందిస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్న బిఆర్ఎస్ సర్కారు 24 గంటలు విద్యుత్‌ను సరఫరా చేయడంలో విఫలమవుతుంద న్నారు. విద్యుత్ కోతలతో వరి పంటలు ఎండిపోతున్నాయన్నారు. విద్యుత్ సమస్యలు వెంటనే పరిష్కరించి 24 గంటలు విద్యుత్ సరఫరా చేయాలన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు శ్రీనివాస్, రవి, శ్రీనివాస్, రవికుమార్‌గుప్తా, కొమురయ్య, రమేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### ఆయిల్‌ఫామ్ పంటలలో పూల గుత్తులను తొలగించాలి

-ఏఓ నాగేందర్‌రెడ్డి



ఆయిల్‌ఫామ్ మొక్క నుండి తొలగించిన పూలను చూపుతున్న ఏఓ నాగేందర్‌రెడ్డి

**మర్కుక్, ఫిబ్రవరి 15 (ప్రభాతవార్త):** ఆయిల్‌ఫామ్ సాగు చేసిన రైతులు ఆయిల్‌ఫామ్ మొక్కలకు వచ్చిన పూల గుత్తులను తొలగించాలని మర్కుక్ మండల వ్యవసాయాధికారి నాగేందర్‌రెడ్డి సూచించారు. బుధవా రం మండలపరిధిలోని వర్ధరాజ్‌పూర్ గ్రామానికి చెందిన లక్కాకుల అనంత రాజ్ సాగుచేసిన ఆయిల్‌ఫామ్ తోటను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాధారణ ఆయిల్‌ఫామ్ మొక్కలు నాటిన 14 నుండి 18 నెలల్లో పూతకు వస్తాయని, ఒకే మొక్కపై ఆడ మరియు మగ పుష్పాలు పూయగా తొలి దశలో వేరు వ్యవస్థ బాగా అభివృద్ధి చెందాలంటే తొలి దశలో వచ్చే పూలను తీసివేయాలని సూచించారు. ఈ ప్రక్రియ 30 నెలల వరకు చేసుకోవాలని సూచించారు. సాంప్రదాయ నూనె గింజల కన్నా ఆయిల్‌ఫామ్ పంట నూనె దిగుబడి 4 నుండి 5 రెట్లు అధికంగా ఉంటుందన్నారు. మొక్కలు నాటిన తర్వాత 4వ సంవత్సరం నుండి కాపు మొదలై 30 సంవత్సరాల వరకు నిరంతరం దిగుబడితో ఆదాయం పొందవచ్చని తెలిపారు. ప్రభుత్వం అందజేస్తున్న సబ్సిడీని సద్వినియోగం చేసుకొని రైతులు ఆయిల్‌ఫామ్ సాగుకు మొగ్గు చూపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయిల్‌ఫెడ్ అధికారి విజయ్, వ్యవసాయ విస్తరణాధికారులు అశ్విని, విష్ణు, రైతులు పాల్గొన్నారు.

### బిసి కమ్యూనిటీ హాల్‌కు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్సీ, ఎఫ్‌డిసి చైర్మన్

**గజ్వేల్, ఫిబ్రవరి 15 (ప్రభాతవార్త):** గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 1వ వార్డులో స్థానిక కౌన్సిలర్ బొగ్గుల చందు ఆధ్వర్యంలో బిసి కమ్యూనిటీ హాల్ నిర్మాణంకు ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, వైస్ చైర్మన్ జకియొద్దీన్‌లు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిఎం కెసిఆర్, మంత్రి హరీష్‌రావుల సహకారంతో గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ అన్ని హంగులతో అభివృద్ధి చెందిందన్నారు. 1వ వార్డులో బిసి కమ్యూనిటీ హాల్‌కు మంత్రి హరీష్ రావు, ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డిలు రూ.10 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ అధ్యక్షుడు ఊడెం కృష్ణారెడ్డి, 20వ వార్డు కౌన్సిలర్ గోపాల్‌రెడ్డి, కో-ఆప్షన్ మెంబర్ షరీఫా ఉమర్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నవాజ్‌మీరా, వర్కింగ్ ప్రెసిడెంట్ నాగుముదిరాజ్, స్థానిక నాయకులు సంగపురం ఎల్లయ్య, పట్టణ సోషల్ మీడియా అధ్యక్షుడు ఎండి.కరీం, పట్టణ యూత్ అధ్యక్షుడు గడియారం స్వామిచారి, బిసిసెల్ అధ్యక్షుడు మల్లేశం, ఆత్మ కమిటీ డైరెక్టర్ సాయి, ఎల్ల వెంకటేష్, ఏఎంసి డైరెక్టర్ చీలసాగర్ ప్రవీణ్, నాయకులు అటుకూరి స్వామి, పొన్నాల కుమార్, మహిళలు ఫర్జానబేగం, సంగపురం భాగ్య, ఎండి.సలీం తదితరులు పాల్గొన్నారు.



బిసి కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న దృశ్యం

# గొల్ల కురుమలకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట

-ఎఫ్‌డిసి చైర్మన్ ప్రతాప్‌రెడ్డి

**మర్కుక్, ఫిబ్రవరి 15 (ప్రభాతవార్త):** రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమంతోపాటు గొల్ల కురుమలకు ప్రభుత్వం పెద్దపీట వేసిందని ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని పాములపర్తిలో బుధవారం కురుమ యాదవ సంఘం కమ్యూనిటీ భవనానికి ఎంపిపి పాండుగౌడ్, జెడ్పిటిసి మంగమ్మరాంచంద్రం, వైస్ ఎంపిపి బాల్‌రెడ్డిలతో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ కురుమ యాదవ సంఘం కమ్యూనిటీ భవన నిర్మా ణం కోసం ప్రభుత్వం రూ.20 లక్షలు కేటాయిం చిందని తెలిపారు. నాణ్యతతో భవన నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తిచేసి అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాచారం చైర్మన్ హరిపంతులు, బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు కృష్ణాగౌడ్, వార్డు



పాములపర్తిలో కమ్యూనిటీ భవనానికి భూమిపూజ చేస్తున్న ఎఫ్‌డిసి చైర్మన్ ప్రతాప్‌రెడ్డి

సభ్యులు ప్రభాకర్, గణేష్, మాజీ ఎంపిటిసి రాజేశ్ గౌడ్, నాయకులు నరేందర్‌రెడ్డి, గ్రామ ఉపాధ్య క్షుడు శ్రీనివాస్‌గౌడ్, జుట్టు సుధాకర్, మేర వెంక టేష్, చెక్కలి రాములు, పిఏసిఎస్ డైరెక్టర్ తలకొ క్కుల రాములు, ఎస్ఎంసి చైర్మన్ చిన్నబోయిన మల్లేష్, చంద్రం, శ్రీనివాస్, లక్ష్మణ్, కురుమ సంఘం నాయకులు బొమ్మ యాదగిరి, బొమ్మ సాయిలు, బొమ్మ బీరయ్య, ఒగ్గ లక్ష్మయ్య, కొమురయ్య, స్వామి, కుమార్, ప్రభాకర్, అశోక్, కనకరాజు, మల్లయ్య, సత్తయ్య, స్వామి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బిజెపి నాయకులు

### బిఆర్ఎస్ నాయకుల అవినీతిని బయటపెడతాం

బిజెపి రాష్ట్రష నాయకులు అంకుగారి శశిధర్‌రెడ్డి

**కొండపాక, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త**

జప్తి నాచారంలో డబుల్ బెడ్‌రూం ఇళ్లల్లో బిఆర్ఎస్ నాయకులు అవక తవకలకు పాల్పడి అనర్హులకు కేటాయించారని బిజెపి రాష్ట్ర నాయకులు అంకు గారి శశిధర్‌రెడ్డి అన్నారు. బుధవారం జప్తి నాచారంలో కర్షర్ వద్ద జరిగిన శక్తి కేంద్ర కార్రర్ మిటీంగ్ ఇంచార్జీ దాసరి భాను చందర్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామాలకు కేటాయించే నిధులన్ని కేంద్ర ప్రభుత్వనివేనని, కేంద్ర పథకాలకు బిఆర్ఎస ప్రభుత్వం పింక్ రంగు వేసుకోని తమవేనని ప్రచారం చేయడం సిగ్గు చేటన్నారు. గ్రామ ప్రాంతాల్లో బిజెపి బలోపేతం కోసం కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. కేంద్రం నుండి ప్రజలకు చేకురుతున్న లబ్ది, పథకాల గురించి కరోన విపత్తులో ఇచ్చిన టీకాల గురించి ప్రజలకు తెలియజేయాలని కోరారు. ఇప్పటి వరకు గ్రామాల్లో దళిత బందు, డబుల్ బెడ్‌రూం లాంటి పథకాలు ప్రజలకు అందకపోవడం బాధకరమన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చక అవినీతికి పాల్పడ బిఆర్ఎస్ నాయకుల చిట్ట విప్పుతామన్నారు. బిఆర్ఎస్ కమిషన్ల కోసం పని చేసు ఒదన్నారు. రాబోయే ఎన్నికల్లో జప్తి నాచారం సర ఒచ్‌గా, వెలికట్ట ఎంపిటీసీగా బిజెపి బలపరిచిన అభ్యర్థులే గెలుస్తారని మండల అధ్యక్షుడు మన్నెం శశిధర్‌రెడ్డి ధీమ వ్యక్తం చేశారు, కర్ణాకర్, రాకేష్, అనిల్, కిషన్ బిజెపిలో చేరారు. కార్యక్రమంలో రాములు, నర్సిలు, షేర్ నరేందర్, లింగం, మల్లేశం, హరికృష్ణ, భాస్కర్, రాజు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

### రైతు బాగుంటేనే మనమంతా సురక్షితం

వికారాబాద్ జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి

**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :**

రైతు బాగుంటేనే మనమంతా సురక్షితమని జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి అన్నారు. బుధవారం వికారాబాద్ జిల్లా బార్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్‌తో పాటు జిల్లా న్యాయమూర్తి కె.సుదర్శన్‌లు పాలో న్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ....జిల్లాలో రైతుల సమస్యలు తీర్చేందుకు రెవెన్యూ సమస్యల ను అధిగమించేందుకు న్యాయవ్యవస్థ సహకారం ఎంతో అవసరమని అన్నారు.ప్రజల సమస్యలు పరిష్కరించడంలో న్యాయవ్యవస్థ చాలా కీలక పాత్ర పోషిస్తుందని ఆ దిశగా పని చేయాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు.జిల్లా కోర్టులు అందుబాటులో ఉంటే ప్రజలకు మేలు జరుగుతుందని ఇందుకు జిల్లా యంత్రాంగం సహకారం ఉంటుందని ఆయన అన్నారు.కోర్టు సముదాయాల్లో మంచి సౌకర్యాలతో ముందుకు వెళ్దామని కలెక్టర్ అన్నారు.భూముల రికార్డులను సరి చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు.జిల్లా న్యాయమూరినత కె.సుదర్శన్ మాట్లాడు తూ....భూములు సమస్యల పరిష్కారంలో మా సహకారం ఉంటుందని అన్నారు. భూసమస్యలు పరిష్కారం అయితే 30శాతం సివిల్ కేసులు తగ్గుతాయని ఆయన అన్నారు.కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కె.మాధవ రెడ్డి,ప్రధాన కార్య దర్శి జగన్,బార్ అసోసియేషన్ సభ్యులు,సీనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

**నీటి పారుదల శాఖ, బ్లాక్ క్వార్టర్స్ స్థలాల పరిశీలన**

అంతకుముందు కోర్టు సముదాయానికి స్థలం సరిపోకపోవడంతో ఇబ్బంది అవుతున్న దృష్ట్యా జిల్లా జడ్జితో కలిసి నీటిపారుదల శాఖ,బ్లాక్ క్వార్టర్స్‌కు కేటాయించిన స్థలాల ను క్షేత్రస్థాయిలో సందర్శించి పరిశీలించారు.ఇట్టి స్థలాలు సర్వే చేసి నివేదికలు సమ ర్పించాలని తహసీల్దారును కలెక్టర్ ఆదేశించారు.

### ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో పూజలు చేయాలి

మంత్రి మల్లారెడ్డి

**మేడ్చల్ ఫిబ్రవరి 15, ప్రభాతవార్త :**

ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో పూజలు చేస్తే సర్వ శుభాలు కలుగుతాయని మంత్రి మల్లారెడ్డి పేర్కొన్నారు. బుధవారం మేడ్చల్ మండలంలో గౌడవెల్లి గ్రామంలోని శ్రీరామలింగేశ్వర స్వామి ఆల యంలో జరుగుతున్న విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమానికి మంత్రి మల్లారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ప్రజలను చల్లగా చూడమని కోరుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ భాస్కర్ యాదవ్, ఎంపిపి రజిత రాజమల్లారెడ్డి, జడ్పిటిసి శైలజ విజేయందర్ రెడ్డి,మున్సిపల్ వైస్ చైర్మన్ రమేష్,మాజీ ఎంపి పి పద్మజగన్ రెడ్డి,మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దయానంద్ యాదవ్, నాయకులు, భక్తులు, పాల్గొన్నారు.

### ఆర్టీసీ ఎండిని కలిసి రాష్ట్ర బిసి కమిషన్ సభ్యుడు

-వికారాబాద్,తాండూరు డిపోలకు కొత్త బస్సులు కేటాయించాలని వినతి

**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :**

ఆర్టీసీ ఎండి సజ్జనార్ ఐపిఎస్‌ని రాష్ట్ర బిసి కమిషన్ సభ్యు లు శుభప్రద్ పటేల్ బస్ భవన్‌లో మర్యాదపూర్వకం గా కలిశారు.వికారాబాద్,తండూరు డిపోలకు కొత్త బస్సులను కేటాయించాలని కోరారు.తాండూరు,వికారాబాద్ నుంచి నిత్యం వేలాది మంది ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణిస్తుంటారని తెలిపారు.కాలం చెల్లిన పాత బస్సులు నిత్యం మోరాయిస్తు న్నట్లు చెప్పారు.పాత బస్సుల వల్ల నిత్యం అనంతగిరి ఘా ట్ వద్ద ప్రమాదాలు అవుతున్నాయని ఎండి సజ్జనార్ దృష్టికి తీసుకెళ్లారు.అలాగే తాండూరు ప్రాంతంలో బస్సు సౌకర్యం లేని గ్రామాలకు బస్సు సర్వీసుల వేసేలా చర్యలు తీసుకోవా లని శుభప్రద్ పటేల్ విజ్ఞప్తి చేశారు.వెంటనే స్పందించిన సజ్జనార్ కొత్త బస్సులు వచ్చిన వెంటనే కేటాయిస్తానని హామీ ఇచ్చారు.అలాగే బస్సు సర్వీసులు లేని గ్రామాలకు బస్సులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటానని సజ్జనార్ తెలిపినట్లు శుభప్రద్ పటేల్ తెలిపారు.

### యువకులు ఆటల్లో రాణించాలి

**తాండూరు టౌన్ ఫిబ్రవరి15,ప్రభాతవార్త:**

యువకులందరూ క్రీడాల్లో రాణించాలని ప్రభాకర్‌గౌడ్ పేర్కొన్నారు. బుధ వారం పాత తాండూరులో ప్రారంభమైన యూనిటీ క్రికెట్ కప్ సీజన్-8కి ముఖ్యఅతిథిగా తాండూర్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు కౌన్సిలర్ ప్రభాకర్ గౌడ్ హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...గత ఎనిమిది ఏళ్లుగా పాత తాండూరులో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్‌కు ముఖ్య అతిథిగా పిలిచినందుకు ఆర్గనైజర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.యువకులు అందరూ క్రీడాల్లో రాణిం చాలని తాండూరు పేరును ఉన్నత స్థానంలో నిల పాలని సూచించారు.పాత తాండూరులో ఆర్గనైజర్‌లు నావాజ్, సం జీవ్, సమద్, ఉస్మాన్ తదితరుల ఆధ్వర్యంలో క్రికెట్ టోర్న మెంట్ నిర్వహించడం అభినందనియమని తెలిపారు.ఈ కార్యక్రమంలో సైలు, నవాజ్ పాల్గొన్నారు.

### నూతనకల్ గ్రామంలో మంచినీటి కేంద్రం ప్రారంభం

**మేడ్చల్ ఫిబ్రవరి15,ప్రభాతవార్త :**

మేడ్చల్ మండలంలోని నూతనకల్ గ్రామంలో సింజంట ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వారి సిఎస్ఆర్ నిధుల సహా యంతో గ్రామ సర్పంచ్ చిన్నోళ్ల కవిత జీవన్ ఆధ్వర్యంలో మంచినీటి కేంద్రమును ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ...గ్రామంలోని ప్రజలందరికి ఇది ఒక మంచి కార్య క్రమాన్ని అని అదేవిధంగా సింజంట ఇండియా ప్రవైట్ లిమిటెడ్ మేనేజ్మెంట్ వారికి ప్రత్యేక దన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సింజంట మేనేజ్ మెంట్ రూబెన్ క్వీన్, టెడ్డి క్రైమర్, టాయ్ అండర్సన్, రెయిమన్కో వాన్డెర్బర్గ్, డెన్నిస్ జాన్వర్గ్, విక్టోరియా బడ్లిక్, క్రిస్టియన్ ఎవెన్యూస్, బోటే, అబిట్, భాస్కర్, మేడ్చల్ ఎంపిపి రజిత రాజు మాల్లారె డ్డి,జడ్పిటిసి శైలజ విజయానంద రెడ్డి,పిఏసిఎస్ చైర్మన్ సిద్ది సురేష్‌రెడ్డి, సర్పంచ్ చిన్నోళ్ల కవిత జీవన్,ఎంఇపిటిసి ఆశ సుల్తానాషాహిన్ పాష, మండల కో ఆప్షన్ రుక్షాల యునిష్ పాష, ఉప సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి,వార్డు మెంబర్లు వేణు,శివా ని నర్సింగరావు, వినోద యాదిరెడ్డి, విజయ్, యూనిస్ పాషా, రమాదేవి సురేష్‌రెడ్డి, పద్మారావు, మమత మహేందర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి స్వరూప, గ్రామ పెద్దలు నాయ కులు, తలారి భూషణం, దర్శన్, అనీఫ్, నందు, సురేష్‌చారి, చిన్నోళ్ల భూషణం తదితరులు పాల్గొన్నారు.

### కంటి వెలుగు వైద్య సిబ్బందికి శాలువాతో సన్మానం

**ఘట్‌కేసర్ రూరల్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:**

మండలంలోని అవుశాపూర్ గ్రామంలో కంటి వెలుగు వైద్య శిబిరం ద్వారా గ్రామస్తులకు వైద్యసేవలు అందించిన వైద్య బృందానికి గ్రామస్తులు బుధ వారం శాలువాకప్పి ఘనంగా సత్కరించారు. గ్రామంలో కంటి వెలుగు ద్వారా గ్రామస్తుల కు వైద్యపరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కంటి అద్దాలు పంపిణీ చేశారని తెలిపారు. గ్రామంలో మొత్తం 1356 మందికి కంటి పరీక్షలు నిర్వహించి 147 మందికి రీడింగ్ గ్లాసెస్ పంపిణీ చేశారని తెలిపారు. 167 మందికి ప్రిస్కప్షన్ గ్లాసెస్ అందజేస్తామని తెలిపారు. వైద్య సిబ్బందికి బీఆర్ఎస్, బీజేపీ నాయకులు పోటాపోటీగా వైద్య సిబ్బందికి శాలువా కప్పి సత్కరించారు. వైద్యసిబ్బందిని సత్కరించిన వారిలో గ్రామ సర్పంచ్ ఏనుగు కావేరి, ఉపసర్పంచ్ ఏలుసాని అయిలయ్య యాదవ్, జిల్లా రైతు సమ న్వయ సమితి సభ్యుడు దొంకెని బిక్షపతి గౌడ్, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పన్నాల కొండల్ రెడ్డి, బీజేపీ మండల నాయకుడు ఏనుగు మచ్చేందర్ రెడ్డి, గ్రామ దేవాల య కమిటీ అధ్యక్షుడు పన్నాల మల్లారెడ్డి, స్థానిక పంచా యతీ వార్డు సభ్యులు కే. వీరేశం, బోడిగే శ్రీనివాస్ గౌడ్, ఎం. రాధ, కె. మల్లేశ్, నాయకులు కంచర్ల వెంకట్ రెడ్డి, పి. సాయిలు తదితరులు పాల్గొన్నారు.

### బదిలీపై వెళ్లిన ఏఎస్పీకి సన్మానం

**వికారాబాద్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:**

జిల్లాలో ఏఎస్పీ గా పని చేసి సైబరాబాద్ ఎస్ఓటి కి బదిలీ పైన వెళ్ళిన అదనపు ఎస్పి ఎం.ఏ.రశీద్ ని బుధవారం జిల్లా ఎస్పి కోటిరెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి మాట్లాడుతూ, ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సాధారణమని, అధికారుల సేవవలు ఎల్లప్పుడూ గుర్తుండి పోయేవిధంగా ప్రజల మన్ననలను సంపాదించుకోవాలని పేర్కొ న్నారు. ఏఎస్పీ రశీద్ మరిన్ని ఉన్నతమైన పదవులు చేపట్టి ప్రజలకు సేవ చేయాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ డీఎస్పీ సత్య నారాయణ, తాండూరు డీఎస్పీ శేఖర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ పాలకవర్గంపై అధిష్టానం దృష్టి సారించాలి

-బిఆర్ఎస్ బిసి సెల్ పట్టణ ప్రధాన కార్యదర్శి కన్నాయాదవ్

**గజ్వేల్, ఫిబ్రవరి 15 (ప్రభాతవార్త):** గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీపరిధిలోని పలు వార్డుల్లో ప్రజలకు అనేక సమస్యలు ఉన్నాయని, సమస్యలను పక్కనబెట్టి మున్సిపల్ పాలకవర్గ సభ్యులు మున్సిపల్ చైర్మన్‌పై అవిశ్వాస తీర్మాణం పెట్టి క్యాంపుకు వెళ్ళడం సమంజసం కాదని బిఆర్ ఎస్ పట్టణ బిసిసెల్ ప్రధానకార్యదర్శి, గజ్వేల్ మం డల యాదవ సంఘం అధ్యక్షుడు కొనమైన కన్నా యాదవ్, నాచారం దేవస్థానం డైరెక్టర్ మామిడి నరేష్‌గౌడ్ పేర్కొన్నారు. బుధవారం గజ్వేల్ మున్సి పల్ పరిధిలోని ప్రజ్ఞాపూర్‌లో స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు, మంత్రి హరీష్‌రావు సహకారంతో గతంలో ఎన్నడూ లేనివిధంగా గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ అభి వృద్ధి చెందిందని పేర్కొన్నారు. మున్సిపల్ పాలక వర్గం, చైర్మన్‌ల మధ్య సయోధ్య లేకపోవడంతోనే ఇలాంటి కార్యక్రమాలు జరుగుతున్నాయని, వీటి వల్ల మున్సిపల్ పరిధిలోని ప్రజలు వారి సమస్యలు చెప్పుకోవడానికి స్థానిక ప్రజాప్రతినిధులు అందు బాటులో లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కుంటు న్నారన్నారు. గజ్వేల్ నియోజకవర్గానికి ప్రాతినిథ్యం వహిస్తున్న ముఖ్యమంత్రి కెసిఆర్, మంత్రి హరీష్



మాట్లాడుతున్న కన్నాయాదవ్, నరేష్‌గౌడ్

రావుల అండదండలు ఉండగా ఆది నుంచి మున్సి పల్ చైర్మన్, పాలకవర్గ సభ్యులు వైరం పెంచు కోవడం ఎంతవరకు సమంజసమన్నారు. మున్సి పల్ చైర్మన్ రాజమౌళి అవినీతికి పాల్పడితే ప్రజల ముందు చేసినఅవినీతిని బయటపెట్టాలి తప్ప ఇలా అవిశ్వాస తీర్మాణం పెట్టడం సమంజసం కాద న్నారు. వారం రోజుల క్రితం ముఖ్యమంత్రి చంద్ర శేఖరావు ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇళ్ల పంపిణీకి అర్హులైనవారి లిస్టును విడుదల చేశారని, అలాగే వార్డుల్లో యుజిడి పనులు పూర్తిగా నిలిచిపోయాయని, స్థానిక ప్రజాప్రతినిధులు లేకపో వడంతో వార్డుల్లో అభివృద్ధి కుంటు పడుతుంద న్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ ఉపాధ్యక్షుడు మర్రి స్వామి, నాయకులు ఉడుగుల నవీన్, కుర్రె కర్ణాకర్‌రెడ్డి, ఉడుగుల ప్రవీణ్, అరునోజి శ్రీనివాస్‌చారి తదితరులు పాల్గొన్నారు.



రికార్డులు తనిఖీ చేస్తున్న సీసీఆర్ సంస్థ ప్రతినిధులు

### సమాచార హక్కు చట్టం సామాన్యులకు వరం

మీడియా కో ఆర్డినేటర్ సాజిద్ పాషా

**కొండపాక, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త :** సమాచార హక్కు చట్టం సామాన్య ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందని సీసీఆర్ సంస్థ సెంట్రల్ కమిటీ సభ్యుడు శ్రీనివాస్, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ గుండ్ల శివచంద్రం, రాష్ట్ర మీడియా కో ఆర్డినేటర్ సాజిద్ పాషా అన్నారు. బుధవారం కొండపాక మండల రెవెన్యూ కార్యాలయంలో రికార్డులు తనిఖీ చేశారు. సమాచార హక్కు చట్టం సామా న్యులకు వరంలాంటిదన్నారు. సీసీఆర్ సంస్థ రికార్డుల తనిఖీ కోసం దర ఖాస్తు చేసుకోగా అధికారులు బుధవారం సమయం కేటాయించారని తెలి పారు.సమాచార హక్కు చట్టం అందరికి అందుబాటులోకి తీసుకురావడానకి అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రికార్డుల తనిఖీలో తెలిన విషయాలను ఉన్నతధికారులకు అందిస్తామన్నారు. సమాచార హక్కు చట్టాన్ని కాపాడుకోవడానికి కృషి చేయాలని పిలుపు నిచ్చారు. పారదర్శక పాలన కోసమే సీసీఆర్ సంస్థ పాటుపడుతుందన్నారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులు రాజు, సురేందర్‌రెడ్డి, ఇల్యాసుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

### వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌దే అధికారం

కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు విజయ్‌కుమార్



మాట్లాడుతున్న విజయ్ కుమార్

**కొండపాక, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ విభాగం జిల్లా అధ్యక్షుడిగా నియామకమైన కొండపాక విజయ్ కుమార్ బుధవారం పూర్తి స్థాయిలో బాధ్యతలు చేపట్టారు. బుధవారం మర్పడ్గలోని శ్రీ విజయ దుర్గ సమ్మేత సంతాన మల్లికార్జున స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, సిద్దిపేట పాత బస్టాండ్ వద్ద అంబేద్కర్ విగ్రహనికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పాలనలో దోపిడిలు, దొంగతనాలు, దౌర్జన్యాలు పెరిగిపోయాయని మండి పడ్డారు. త్వరలోనే బిఆర్ఎస్‌ను రాజకీయంగా ప్రజలు బొందపెడతరన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వస్తుందని అశభావం వ్యక్తం చేశారు. జిల్లాలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తానన్నారు. కార్యక్రమంలో డిసిసి డెలిగెట్ సభ్యులు జశ్వంత్‌రెడ్డి, మామిడాల శ్రీను, ఉప సర్పంచ్ మంద కొమురయ్య, పర్శరాములు యాదవ్, బుద్ది రమేష్, వడ్లకొండ రవీందర్, బ్రహ్మం, శ్రీను, కొంచం రవి, మంచాల ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

### నేటి నుంచి ఉచిత కోచింగ్ క్లాసులు

**గజ్వేల్, ఫిబ్రవరి 15 (ప్రభాతవార్త):** టివైఆర్ ఫౌండేషన్ గ్రంథాలయం విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో అన్ని పోటీ పరీక్షలకు ఉచిత కోచింగ్ క్లాసులు ఈనెల 16వ తేదీ నుండి ప్రతి రోజు ఉదయం 11 గంటలకు టివైఆర్ ఫ్రైడ్ కాంప్లెక్స్ రెండవ అంతస్తులో నిర్వహించబడునని టివైఆర్ ఫౌండేషన్ చైర్మన్ తలకొక్కుల రాజు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ రానున్న గ్రూప్ పరీక్షలకు విద్యార్థులకు ఉచిత శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. శిక్షణా సంస్థలో పోటీ పరీక్షలకు సంబంధించిన అన్ని పుస్తకాలు కంప్యూటర్స్, మ్యాగజైన్స్ అందుబాటులో ఉంటాయన్నారు. ఉద్యోగానికి పోటీపడే విద్యార్థులు ఉచిత క్లాసులకు హాజరై ఉన్నత ఉద్యోగాలు సాధించాలని వారు పేర్కొన్నారు.



రాజీవ్ రహదారిపై బోల్తా కొట్టిన కారు

### రోడ్డు ప్రమాదంలో కారు డ్రైవర్ మృతి

మరో నలుగురికి తీవ్ర గాయాలు

**చిన్నకోడూరు, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త :**

మండల పరిధిలోని ఇబ్రహీంనగర్ గ్రామ శివారు లోని రాజీవ్ రహదారిపై కారు అదుపుతప్పి చెట్టుకు ఢీకొని బొల్తాపడడంతో కారు డ్రైవర్ మృతి చెందగా మరో నలుగురాకా తీవ్ర గాయాలైన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. ఎస్ఐ శివనందం, గ్రామస్థుల కథనం ప్రకారం... గోదావరిఖని సింగ రేణి ఉద్యోగి తాటిపాముల అరవింద్(31) మూడు రోజుల క్రితం హైదారాబాద్‌లోని తన నివాసంలో గృహప్రవేశంచేసుకొని తిరిగి మంచిర్యాలకు బయలు దేరినట్లు తెలిపారు. ఈ క్రమంలో ఇబ్రహీంనగర్ శివారులోకి రాగానే కారు అదపు తప్పి చెట్టును ఢీ కొనడంతో కారు నడుపుతున్న అరవింద్ మృతి చెందగా తల్లి కవిత, భార్య నవ్య, అత్తమ్మ భారతి, పిల్లలు ఇమ్మన్యూ, కవితశ్రీలకు గాయాలయ్యాయి.

**ఆటోను ఢీకొట్టిన కారు... విద్యార్థులకు గాయలు**

చిన్నకోడూరు నుంచి ఇబ్రహీనగర్‌కు మోడల్ స్కూల్‌కు విద్యార్థులను తీసుకెళ్తున్న అటోను కారు ఢీ కొట్టడంతో ఆటోలో ప్రయాణిస్తున్న విద్యార్థులకు గాయలయ్యాయి. విదా ర్యర్థులు భానుప్రకాష్,రెడ్డి అశోక్‌రెడ్డి, అంబికలకు తీవ్ర గాయాలయ్యాయి. భానుప్రకాష్, భారతిని మెరుగైన వైద్యం కోసం హైదారాబాద్‌కు తరలించారు. సంఘటన స్థలాన్ని సిద్దిపేట రూరల్ సీఐ జానకీరాంరెడ్డి సందర్శించి సంఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు.

**విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలి**

ఇబ్రహీంనగర్ గ్రామ శివారులో జరిగిన అటో ప్రమాదంలో గాయపడిన విద్యార్థులను ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు సిద్దిపేట జిల్లా అసు పత్రిలో పరామర్శించారు. విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ కాశీనాథ్‌కు సూచించారు. తల్లిదండ్రులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని విద్యార్థులకు మెరుగైన వైద్యం అందిస్తామ న్నారు. అయన వెంట బిఆర్ఎస్ నాయకులు వేలేటీ రాధాక్రిష్ణశర్మ ఉన్నారు.



గాయపడిన విద్యార్థులను పరామర్శిస్తున్న మంత్రి హరీష్‌రావు



ఎల్ఓసిని అందచేస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

## లక్ష రూపాయల ఎల్ఓసి అందజేత

**జహీరాబాద్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:** నిరుపేదలకు అండగా తెలంగాణ ప్రభుత్వం నిలుస్తోందని జహీరాబాద్ శాసన సభ్యులు కొనింటి మాణిక్‌రావు అన్నారు. బుధవారం పట్టణంలోని క్యాంప్ కార్యాలయంలో పట్టణంలోని బాబానగర్‌కు చెందిన ఎం శేషాచలం అనారోగ్యంతో అవస్థలు పడుతున్నట్లు తెలుసుకున్న ఎమ్మెల్యే ముఖ్యమంత్రి సహాయ నిధి కింది 1 లక్ష రూపాయలను మంజూరు చేయించారు. మంజూరు అయిన 1 లక్ష రూపాయల ఎల్ఓసిని బాధిత కుటుంబ సభ్యులకు అందచేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఇజ్రాయిల్ బాబి, సత్యం ముదిరాజ్, మొహమ్మద్ యూనిస్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలను సందర్శించిన ఎంపిడిఓ



ముస్తాపూర్‌లో నర్సరీని పరిశీలిస్తున్న ఎంపిడిఓ వెంకట్‌రెడ్డి దృశ్యం

**న్యాల్‌కల్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:** మండలంలోని ఆయా గ్రామాల్లో కొనసాగుతున్న పనులను మండల ఎంపిడిఓ వెంకట్‌రెడ్డి పరిశీలించారు. మండలంలోని చాల్కి గ్రామాన్ని సందర్శించి గ్రామ శివారులో కొనసాగుతున్న ఉపాధి హామి పనులను పరిశీలించారు. కాకిజనవాడ, ముస్తాపూర్ గ్రామాల్లో నిర్వహిస్తున్న నర్సరీలను పరిశీలించి బాధ్యులు పలు సూచనలు చేశారు. చాల్కి గ్రామంలో కొనసాగుతున్న కంటి వెలుగు శిబిరాన్ని పరిశీలించి రోగులతో పలు విషయాలను అడగితెలుసుకున్నారు. శిబిరానికి వచ్చే ప్రజల పట్ల అధికారులు, వైద్యులు, సిబ్బంది మర్యాదగా ప్రవర్తిస్తూ చికిత్స అందించాలని, శిబిరంలో ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.

## చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

**నాగల్‌గిద్ద, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన నాగల్‌గిద్దలోని మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఆయా గ్రామాల లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి పంపిణి చేశారు. తెలంగాణ ప్రభుత్వం ప్రజల కోసం అమలు చేస్తున్న పథకాలపై ఎమ్మెల్యే వివరించారు. తెలంగాణ రాష్ట్ర భారత దేశానికే ఆదర్శంగా పనులు కొనసాగిస్తున్నట్లు గుర్తు చేశారు. కార్యక్రమంలో ఎంపిపి అధ్యక్షురాలు మోతిబాయి రాథోడ్, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు నందు పాటిల్, సర్పంచ్ సంజీవరెడ్డి, అంజిరెడ్డి, నర్సింలు, మారుతి, రవికుమార్, కో-ఆప్షన్ సభ్యులు రషీద్, గూడూర్ మాజీ సర్పంచ్ జగప్ప, నాయకులు నాగ్‌శెట్టి, ప్రహలాద్, విజయ్, అంజిరెడ్డి, లబ్దిదారులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో బియ్యం వ్యాపారి మృతి

### భార్యకు తీవ్రగాయాలు ఆసుపత్రిలో చికిత్స

**జహీరాబాద్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:** జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో భర్త తిరిగిరాని లోకాలకు చేరిపోగా భార్య ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆస్పత్రిలో చికిత్స అందుకుంటున్న సంఘటన జాతీయ రహదారిపై బుధవారం చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించి మృతుని కుటుంబ సభ్యులు కథనం ప్రకారం...జహీరాబాద్ పట్టణానికి చెందిన బియ్యం వ్యాపారి మహమ్మద్ ముక్తార్ కర్ణాటకలోని మన్నెక్కెల్లి గ్రామంకు ద్విచక్ర వాహనంపై తన భార్యతో కలిసి వెళ్లి పనులు ముగించుకుని తిరిగి జహీరాబాద్ వైపు వస్తున్న క్రమంలో వెనుకాల నుంచి వచ్చిన టిప్పర్ లారీ ద్విచక్ర వాహనాన్ని ఢీకొంది. ప్రమాదంలో ముక్తార్ అక్కడికి అక్కడే మృత్యువాత పడగా ముక్తార్ భార్యకు తీవ్రంగా గాయాలయ్యాయ న్నారు. క్షతగాత్రురాలిని కర్ణాటకలోని బీదర్ ఆస్పత్రికి తరలించి చికిత్సలు అందిస్తున్నారు.

## ఇన్సురెన్స్ చెక్కును అందజేసిన ఎమ్మెల్యే



ఇన్సురెన్సు చెక్కును అందచేస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

**ఝరాసంగం, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:** మండలంలోని జూనేగావన గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త బోయిని కిష్టయ్య ప్రమాదావశాస్తు మృతి చెందడంతో పార్టీ ఇన్సురెన్సు కింద 2 లక్షల రూపాయలను అందచేసింది. పార్టీలో క్రీయ శీలక సభ్యత్వం ఉన్న కార్యకర్తలు ప్రమాదావశాస్తు మృతి చెందితే పార్టీ తరఫున బాధిత కుటుంబానికి 2 లక్షల రూపాయలు అందించడం తెలసిందే. ఇందులో భాగంగా కిష్టయ్య కుటుంబానికి ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు బుధవారం 2 లక్షల రూపాయల చెక్కును అందించారు. కార్యక్రమంలో ఆత్మ కమిటి చైర్మన్ పెంటారెడ్డి, బిఆదర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి నర్సింలు, జహీరాబాద్ పట్టణ అధ్యక్షులు సయ్యద్ మోమియుద్దీన్, జునేగాం గ్రామ సర్పంచ్ కృష్ణ యాదవ్, నాయకులు ఇజ్రాయిల్ బాబి, సత్యం ముదిరాజ్ పాల్గొన్నారు.

### శిలాజ ఇంధన మద్దతు అవసరం

2030 నాటికి భారతదేశం తన జిడిపి ఉద్గారాల తీవ్రతను 45శాతం తగ్గించాలనే లక్ష్యాన్ని సాధించాలంటే శిలాజ ఇంధ నంకీలక పాత్ర పోషిస్తుందని పరిశ్రమ నాయకులు భావిస్తున్నారు. ఒక సెషన్‌లో తక్కువ కార్బన్ శక్తి మిశ్రమానికి పరివర్తన ఎలా ఇంధన సంస్థలు అనుకూలిస్తున్నాయా? ఈ రోజు ఇండియా ఎనర్జీ వీక్‌లో నిపుణుల క్లీన్ ఎనర్జీ రోడ్‌మ్యాప్‌లో శిలాజ ఇంధనం యొక్క ప్రాముఖ్యతను హైలైట్ చేశారు.క్లీన్ ఎనర్జీ సిస్టమ్‌లను నిర్మించడం అనేది చాలా సమయం పడుతుంది. కాబట్టి రెండింటినీ చేయడం స్మార్ట్ ఎంపిక. ఇప్పటికే ఉన్న సామర్థ్యాల మార్పు మరియు కొత్త శక్తి సామర్థ్యాల సృష్టి కలిసి జరగాలి అని ఎస్సార్ క్యాపిటల్ డైరెక్టర్ మరియు ఎస్సార్ఆయిల్ యుకె బోర్డు చైర్మన్ ప్రశాంత్ రుయాఅన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు



సేవాలాల్ మహారాజ్ దేవాయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి



సేవాలాల్ జయంతిని పురస్కరించుకుని నార్సింగిలో బోనాలు నిర్వహిస్తున్న దృశ్యం



సద్గురు సంత్ శ్రీ సేవాలాల్ జయంతిని సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి తదితరులు

# ప్రతి ఒక్కరు సేవాలాల్ అడుగు జాడల్లో నడవాలి

**జహీరాబాద్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త :** నియోజకవర కేంద్రమైన జహీరాబాద్ పట్టణంతో పాటు ఆయా తండాల్లో బుధవారం సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాన్ని గిరిజనులు ఘనంగా జరుపుకున్నారు. బంజారాల ఆరాధ్యదైవం శ్రీశ్రీశ్రీ సంత్ సద్గురు శక్తి పీఠ సేవా లాల్ మహారాజ్ 284వ జయంతిని పురష్కరించుకుని నియోజకవర్గంలోని 54 తండాల్లో గిరిజనులు ఆనందోత్సవాలతో, భక్తి శ్రద్దలతో జయంతి ఉత్సవాలను చేసుకున్నారు. ఉదయం బంజారా నగర్ కాలనీలో, బంజారా భవన్‌లో జండావిష్కరణ చేశారు. మధ్యాహ్నం పట్టణంలోని భవాని మాత మందిరం నుంచి అందంగా అలంకరించిన రథంపై సంత్ సద్గురు సేవాలాల్ మహారాజ్ చిత్ర పటాన్ని ఐబి, బస్‌స్టాండ్, జేసి బ్రదర్స్, తహసీల్దార్ కార్యాలయాల గుండా హౌజింగ్ బోర్డు కాలనీలోని బంజారా భవన్ వరకు ఊరేగించారు.

### బంజారా భవన్‌లో భోగ్ బండార్

పట్టణంలోని హౌజింగ్ బోర్డు కాలనీలోని బంజారా భవన్‌లో భోగ్ బండార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అర్జున్‌నాయక్ తండాకు చెందిన గిరిజన విద్యార్థులు ప్రదర్శించిన నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు, బంజారాల గురువు శ్రీ గోవింద్ మహారాజ్, ఎస్ఎస్‌బిఎస్ అధ్యక్షులు మోతిరామ్‌రాథోడ్, పిఎసిఎస్ చైర్మన్ కిషన్‌రావు పవార్, టిబేస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తులసీరామ్ రాథోడ్, సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి అర్జున్ చౌహాన్, మొగుడంపల్లి జడ్పీటిసి సభ్యులు విజయ్ మోహన్‌రెడ్డి, సంగారెడ్డి జిల్లా సిఐఓ సిహెచ్ ఎల్లయ్య, సామాజిక సేవకుడు కిజార్ యాఫై, యువ నాయకులు, మహ్మద్ తన్వీర్, టి బేస్ జిల్లా అధ్యక్షులు తుకారాం చౌహాన్, గౌరవ అధ్యక్షులు హీరురాథోడ్, ఉత్సవ కమిటి అధ్యక్షులు పవార్ శ్రీనివాస్ నాయక్, ఆత్మ కమిటి చైర్మన్ పెంటారెడ్డి, కమిటలి సభ్యులు, టి బేస్ నాయకులు, గిరిజన ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

### గొప్పస్ఫూర్తి ప్రధాత సంత్ సేవాలాల్ మహారాజ్

### పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

**రామచంద్రాపురం, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:** గిరిజనుల ఆరాధ్యదైవం సంత్ఫ శ్రీ సేవాలాల్ మహారాజ్ గొప్ప స్ఫూర్తి ప్రదాత అని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 284వ జయంతిని పురస్కరించుకొని... తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని విద్యుత్‌నగర్ కాలనీలలోగల సేవాలాల్ మహారాజ్ దేవాయంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం 57 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించిన బంజారా భవన్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో గిరిజనులు ఆర్థికంగా, సామాజికంగా అభ్యున్నతి సాధిస్తున్నారని ఆనందం వ్యక్తం చేశారు. సేవాలాల్ ఆశయాల సాధన కోసం రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణలోని తండాలను, గ్రామపంచాయతీలుగా మార్చి గిరిజనుల చిరకాల వాంఛను నెరవేర్చి, పరిపాలనలో వారిని భాగస్వాములను చేసని మహోన్నత వ్యక్తి ముఖ్యమంత్రి కెసిఆర్ అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ రాములు గౌడ్, సీనియర్ నాయకులు సోమిరెడ్డి, ఆయా వార్డుల కౌన్సిలర్లు పాల్గొన్నారు.

### నార్సింగిలో ఘనంగా సేవాలాల్ జయంతి ఉత్సవం

**పాపన్నపేట, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:** మండల పరిదిలోని నార్సింగి గ్రామంలో బుదవారం గిరిజనుల ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. నార్సింగి చౌరస్తా నుంచి గిరిజనులు ర్యాలీతో పాటు భోనాల ఊరేగింపును నిర్వహించారు. ఆలయ వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు రాజు, పూల్‌సింగ్, హీరోలాల్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

### గిరిజనుల అభివృద్ధి కోసం ప్రభుత్వం విశేష కృషి

### ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి

**నర్సాపూర్, ఫిబ్రవరి 15 .ప్రభాతవార్త:** గిరిజనుల అభివృద్ధి కోసం బిఆర్ఎస్ ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందని అదేవిదంగా వచ్చె సంవత్సరంలో ఈ సద్గురు సంత్ శ్రీ సేవాలాల్ జయంతిని సెలవు దినంగా ప్రకటిస్తామని చిలుముల మదన్‌రెడ్డి అన్నారు.బుదవారం నర్సాపూర్ పట్టణంలో సద్గురు సంత్ శ్రీ సేవాలాల్ 284 వ జయంతిని ఘనంగా జరుపకున్నారు. ఈకార్యక్రమానికి ఎమ్మెల్యే మదన్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై గిరిజనుల ఉద్దేశించి మాట్లాడారు వచ్చె సంవత్సరం సేవాలాల్ జయంతిని సెలవు దినంగా ప్రకటించేందుకు ముఖ్యమంత్రి కెసిఆర్ సానుకూలంగా స్పందించారని గుర్తు చేశారు. రాష్ట్రంలో ఎక్కడ లేనివిదంగా నర్సాపూర్ నియోజక వర్గంలో 55 కోట్ల తో గిరిజన తండాల్లో సిసి రోడ్లను నిర్మాణం చేసినట్లు తెలిపారు.అంతేగాక గిరిజన తండాల్లో బిటి రోడ్ల నిర్మాణాల కోసం 134 కోట్ల నిధుల మంజూరు కోసం ప్రతి పాదనలు పంపామని తెలిపారు. కాగా ఇందులో 82 కోట్ల నిధులు ప్రభుత్వం నుండి మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఈబిటి రోడ్ల నిర్మాన పనులను త్వరలోనే ప్రారంబిస్తామని తెలిపారు. నియోజకవర్గ కేంద్రమైన నర్సాపూర్ పట్టణంలో కోటి రూపాయిల వ్యయంతో గిరిజన కమ్యూనిటి భవనాన్ని నిర్మించ నున్నట్లు ఆయన తెలిపారు.అయితే నర్సాపూర్‌లో నిర్మిస్తున్న జగదాంభ ఆలయ నిర్మాణానికి తనవంతు సహాయంగా 5 లక్షల విరాళాన్ని ఇస్తున్నట్లు ఎమ్మెల్యే మదన్‌రెడ్డి ప్రకటించారు.సద్గురు సంత్ శ్రీ సేవాలాల్ మహరాజ్ అడుగు జాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని ఎమ్మెల్యే మదన్‌రెడ్డి సూచించారు. ఈ మేరకు సేవాలాల్ జయంతి సందర్భంగా వివిద గిరిజన గురుకుల పాఠశాలల విధ్యార్థులు గిరిజన వేశాధారణ ధరించి పలు సాంస్కృతిక కార్యక్రమాలు డాన్స్‌లు చేశారు ఈ డాన్స్‌లు, నృత్యాలు పలువురిని ఎంతగానో ఆకట్టుకున్నాయి. అంతకు ముందు నర్సాపూర్ పట్టణంలోని అంబెద్కర్ చౌరస్తా వద్ద సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా బారీ ర్యాలీని ఎమ్మెల్యే మదన్‌రెడ్డి ప్రారంబించారు.ఈ ర్యాలీ చౌరస్తా నుండి ప్రారంభమై బస్టాండన రోడ్డు మీదుగా శ్రీ జగదాంభ ఆలయం వరకు సాగింది కాగా ఈ ర్యాలీలో ఎమ్మెల్యే మదన్‌రెడ్డి డాన్స్ చేసి అందరిని ఆకట్టుకున్నారు. ఈకార్యక్రమంలోరాష్ట్ర లేబర్ వేల్ఫేర్ బోర్డు చైర్మన్ దేవేందర్‌రెడ్డి, మెదక్ డిటిఓ కేశోరామ్ నాయక్, ఎంపిపి జ్యోతి సురేశ్‌నాయక్, జడ్‌పిటిసీ బాబ్యానాయక్, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అశోక్‌గౌడ్, ఫైడి శ్రీధర్‌గుప్త, టిఆర్ఎస్ యువజన నాయకులు లకావత్ రమేశ్‌నాయక్,ఎంఇఓ బుచ్యానాయక్, జిఎం. చత్రునాయక్, సామ్యానాయక్, రాంచందర్‌నాయక్, ధన్‌సింగ్, శ్రీనివాస్‌నాయక్, సురేశ్‌నా యక్,పెంట్యానాయక్, రాంసింగ్, రమేశ్‌నాయ క్, చెన్నానాయక్, శివాజీ నాయక్, గణేశ్‌నాయక్, ఉమ్లా నాయక్, బంజారా గిరిజన నాయకులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న నాయకులు

## దొడ్డి కొమురయ్య విగ్రహ సభను విజయవంతం చేయండి

### జిల్లా కురుమ సంఘం అధ్యక్షులు బూరుగడ్డ పుష్ప నగేష్

**సదాశివపేట, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:** సంగారెడ్డిలో ఈ నెల 26న మంత్రి హరీష్‌రావు చేతుల మీదుగా ప్రారంభించబోతున్న దొడ్డి కొమురయ్య విగ్రహ సభకు అత్యధిక జనాలను తరలించడం కోసం బుధవారం సదాశివపేట మండలం ఆత్మకూర్, బొబ్బిలిగామ, ఏటిగడ్డ సంఘం, మాలపాడు గ్రామాలలో కురుమ యువత అధ్వర్యంలో సన్నాక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి సంగారెడ్డి జిల్లా కురుమ సంఘం అధ్యక్షులు బూరుగడ్డ పుష్ప నగేష్ కురుమ మాట్లాడుతూ సంగారెడ్డి పట్టణానికి సదాశివపేట మండలం దగ్గర్లో ఉంది కావున సదాశివపేట మండలం, పట్టణం నుండి ఎక్కువ సంఖ్యలో ప్రజలను తీసుకురావాలని అదే రకంగా యువత బైక్లను కూడా తీసుకుని రావాలని కోరారు. సభను మన కుటుంబ సభగా భావించి అధిక సంఖ్యలో ప్రజలు వచ్చే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కురుమ యువత అధ్యక్షులు కొల్కురి ప్రవీణ్‌కుమార్, సంగారెడ్డి జిల్లా ముఖ్య నాయకులు ఆత్మకూర్ ఎంపిటిసి సత్యనారాయణ కురుమ, ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ డైరెక్టర్ నగేష్ కురుమ, కురుమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కిష్టయ్య కురుమ, సంగారెడ్డి నియోజకవర్గ కురుమ యువత అధ్యక్షులు కొతగొల్ల సోమశేఖర్ కురుమ, రాందాస్ కురుమ, రవికుమార్ కురుమ, శ్రీశైలం కురుమ, మిట్టప్ప, శివకుమార్ కురుమ, సంగన్న కురుమ, రమేష్ కురుమ, బాగన్న తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి హరీష్ రావును కలిసిన కార్పొరేటర్



అభివృద్ధిపనుల కరపత్రాన్ని విడుదల చేస్తున్న మంత్రి హరీష్ రావు, కార్పొరేటర్ సింధుఆదర్శ్‌రెడ్డి దంపతులు

**రామచంద్రాపురం, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:** వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావును బుధవారం నగరంలోని ఆయన నివాసంలో భారతీనగర్ డివిజన్ కార్పొరేటర్ వెన్నవరం సింధుఆదర్శ్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. మంత్రి హరీష్ రావు చేతుల మీదుగా భారతీనగర్ డివిజన్‌లో జరిగిన అభివృద్ధిపనుల గురించి కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ గడిచిన ఏడేళ్లలో 100 కోట్లకుపైగా అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని అన్నారు. ఫెన్సింగ్ ఏరియాలో సుమారు 40 ఏళ్లగా నివసిస్తున్న లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేసిన ఘనత మంత్రి హరీష్ రావుకు దక్కుతుందని తెలిపారు. అదే విధంగా కాలనీలో అభివృద్ధి పనుల కు సహకరించిన మంత్రులు హరీష్ రావు, కేటీఆర్, ఎంపీలు కొత్త ప్రభాకర్‌రెడ్డి, రంజిత్‌రెడ్డి, ప్రభుత్వ విప్ అరేకపూడి గాంధీ, పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి, శాసనమండలి మాజీ చైర్మన్ భూపాల్‌రెడ్డిలకు బిఆర్ఎస్ కమిటీ సుభ్యులకు, కాలనీ అధ్యక్షులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

### కేంబ్రిడ్జి ఆధ్వర్యంలో ఉచిత ఉపాధ్యాయ శిక్షణ

ప్రముఖ అంతర్జాతీయ విద్యా సంస్థ కేంబ్రిడ్జి యూనివర్సిటీ ప్రెస్ అండ్ అస్సెస్మెంట్ ఆధ్వర్యంలో నగరంలో ఉచిత ఉపాధ్యాయ శిక్షణ వర్క్ షాప్స్ నిర్వహించనున్నారు. ఈ విష యాన్ని నగరంలో నిర్వహిం చిన సమావేశంలో సంస్థ కంట్రీ హెడ్ టికె అరుణాచలం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగర వ్యాప్తంగా కేంబ్రిడ్జి లెర్నింగ్ పార్ట్‌నర్స్‌ను ఏర్పాటు చేస్తున్నామన్నారు.

## విజేతలకు నగదు బహుమతి, ప్రశంసా పత్రాలు అందజేసిన మంత్రి

**సిద్దిపేట రూరల్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త :** సిద్దిపేట జిల్లా దళిత్ వర్కింగ్ జర్నలిస్టు వెల్ఫేర్ సొసైటీ అధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని ప్రభుత్వ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థులకు అంబేద్కర్, మహనీయుల చరిత్రపై నిర్వహించిన వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విజేతలకు జిల్లా కేంద్రంలోని విపంచి అడిటోరియంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు చేతుల మీదుగా మొదటి బహుమతి గెలుచుకున్న ఎర్రోళ్ల అంకితకు రూ.25 వేలు, రెండు బహుమతి గెలుచుకున్న హుస్నాబాద్‌కు వి.అనుషకు రూ.15 వేల నగదును అందజేశారు. అలాగే పోటీలలో పాల్గొన్న 25 మంది విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్‌రావు విద్యార్థులతో కాసేపు ముఖాముఖి నిర్వహించారు. రాజ్యాంగం, సిద్దిపేట పట్టణంలో చేపట్టాల్సిన కార్యక్రమాలపై విద్యార్థుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటి రోజాశర్మ, నర్సింగ్ కౌన్సిల్ సభ్యులు పాల సాయిరాం, మున్సిపల్ వైస్ చైర్మన్ జంగిటి కనకరాజు, దళిత్ వర్కింగ్ జర్నలిస్టు వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు జంగం రాజలింగం, సిద్దిపేట పట్టణ బిఅర్ఎస్ యువజన విభాగం అధ్యక్షులు డాక్టర్ రెడ్డి ప్రభాకర్‌రెడ్డి, బిఅర్ఎస్ నాయకులు కడవెర్గు రాజనర్సు, మచ్చ వేణుగోపాల్‌రెడ్డి, గుడాల శ్రీకాంత్,సాకి అనంద్, పిఅర్‌టియు నాయకులు అస లక్ష్మణ్, దళిత్ వర్కింగ్ జర్నలిస్టు వెల్ఫేర్ సొసైటీ ప్రధాన కార్యదర్శి మంద జనార్ధన్, గౌరవాధ్యక్షులు బి.రాజు, కోశాధికారి చంద్రం, ప్రతినిధులు దేవి కిరణ్, శరత్, సంపత్, వెంకట్, ప్రభుదాస్, గాజుల రవి తదితరులు పాల్గొన్నారు. కాగా మొదటి, రెండో బహుమతి గెలుచుకున్న విద్యార్థులను మంత్రి హరీష్‌రావు శాలువాలతో సత్కరించి డాక్టర్ బి,అర్.అంబేద్కర్ రచించిన రాజ్యాంగ నిఘంటువులను అందజేశారు.

## గుమ్మడిదలలో రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్టాపన



కాటా శ్రీనివాస్ గౌడ్‌ను సన్మానిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

**గుమ్మడిదల, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:** గుమ్మడిదల మండలం గుమ్మడిదల గ్రామంలో రేణుక ఎల్లమ్మ అమ్మవారి ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్న పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్ తోపాటు పిఎస్‌సిసి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శ్రీనివాస్‌రెడ్డి, మండల అధ్యక్షుడు మద్ది వీరారెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, ఎంపీపీ రవీందర్ గౌడ్, వైస్ ఎంపీపీ రమేష్, ఎంపీటీసీ గోవర్ధన్ గౌడ్, జయశంకర్, ప్రతాప్‌రెడ్డి, పెంటరెడ్డి, పుట్టనర్సింగ్, మాజీ ఎంపీటీసీ కిష్టా గౌడ్, వార్డ్ సభ్యులు రవీందర్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి, వాసుదేవ్‌రెడ్డి, కిరణ్, శ్రీనివాస్‌రెడ్డి, శంకర్, సాయి, సత్యనారాయణ, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## పాలిటెక్నిక్ విద్యతో ఉజ్వల భవిష్యత్తు

**నర్సాపూర్, ఫిబ్రవరి 15.ప్రభాతవార్త:.** పాలిటెక్నిక్ విధ్యతో విధ్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని పాల్‌టెక్నిక్ కళాశాల అధ్యాపకులు బి. కాశీనాద్, శ్రీనివాస్ గౌడ్ లు పేర్కొన్నారు. బుదవారం మండల పరిధిలోని ఆవంచ ఉన్నత పాఠశాలలో సంగారెడ్డి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల అధ్యాపక బృందం మండల పరిధిలోని ఆవంచ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విధ్యార్థి విధ్యార్తులకు పాలిటెక్నిక్ విద్యపై అవగాహన చకల్పించారు.. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ విధ్యార్థులు పదవ తరగతి అనంతరం పాలిటెక్నిక్‌లో చేరితే మూడు సంవత్సరాల్లోనే మీ కెరియర్ బాగుంటుందని సూచించారు. అదేవిదంగా బిటెక్ సెకండియర్ లో డైరక్ట్‌గా ప్రవేశం పొందే అవకాశముందన్నారు. బిటెక్ లో ఉండే 80 శాతం సబ్జెక్ట్ ఈ డిప్లొమా లో ఉంటుందని తెలియజేయడం జరిగింది.ఈ మేరకు విధ్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని వారు విధ్యార్థులకు అవగాహన కల్పించారు.పాలిసెట్ 2023 సంవత్సరం క్యాపిం గ్ లో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలోకళాశాల అధ్యాపకులు బి. కాశీనాద్, శ్రీనివాస్ అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తిని హతమార్చిన గుర్తుతెలియని దుండగులు

**వర్గల్, ఫిబ్రవరి 15 (ప్రభాతవార్త):** గుర్తుతెలియని దుండగులు ఓ వ్యక్తిని హతమార్చిన సంఘటన వర్గల్ మండలం గిర్మాపూర్ గ్రామంలో బుధవారం వెలుగుచూసింది. ఈ సంఘటనకు సంబంధించి గౌరారం ఎస్ఐ సంపత్‌కుమార్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. గిర్మాపూర్ గ్రామానికి చెందిన డ్యాగ సాయి మల్లయ్యకు ముగ్గురు కుమారులు కాగా పెద్ద కుమారుడు డ్యాగ జహంగీర్(42)కు గజ్వేల్‌కు చెందిన లక్ష్మితో 18 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వీరికి ఇద్దరు పిల్లలు ఉండగా వారు హాస్టల్‌లో చదువుతున్నారు. ఇతను ఖాళీ సీసాలు ఏరుకొని జీవనం సాగిస్తున్నారు. కాగా జహంగీర్ తన భార్యతో సంసారం విషయంలో మూడు సంవత్సరాల క్రితం గొడవ పడగా భార్య అతన్ని వదిలేసి వెళ్ళింది. దీంతో మద్యానికి బానిసైన జహంగీర్ ఖాళీ సీసాలు ఏరుకొని వచ్చిన డబ్బులతో మద్యం సేవించేవాడు. ఈ క్రమంలో మంగళవారం ఉదయం 10 గంటల సమయంలో ద్విచక్ర వాహనంపై ఇద్దరు వ్యక్తులు జహంగీర్ కోసం రాగా తండ్రి సాయిమల్లయ్య వారిని వివరాలు అడుగగా జహంగీర్‌కు తెలిసిన వారమని చెప్పారు. జహంగీర్ మద్యం మద్యం తాగుతూ కనిపించడంతో సాయిమల్లయ్య అక్కడి నుంచి వెళ్ళిపోయి తిరిగి 2 గంటల సమయంలో ఇంటికి చేరుకోగా తాళం వేసి ఉంది. ఇదిలా వుండగా బుధవారం ఉదయం 11 గంటల సమయంలో సాయిమల్లయ్య ఒక హోటల్ వద్ద కూర్చొని ఉండగా ఓ తెల్లని కారులో గుర్తుతెలియని వ్యక్తులు వచ్చి నీ కొడుకును మీ ఇంటివద్ద చంపి ఇంట్లో వేసి తాళం వేసినామని వెళ్ళి చూడు అని వారు అక్కడి నుండి వెళ్ళిపోయారు. వారి మాటలు విన్న సాయిమల్లయ్య వెంటనే ఇంటికి వెళ్ళి చూడగా జహంగీర్ చనిపోయి ఉండడంతో ఇరుగుపొరుగు వారికి చెప్పడంతో వారు వెంటనే పోలీసులకు సమాచారం అందించారని తెలిపారు. విషయం తెలుసుకున్న తాము సంఘటనా స్థలానికి చేరుకొని విచారించడం జరిగిందని, సాయిమల్లయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సంపత్‌కుమార్ తెలిపారు.

## ఎలమ్మ తల్లిగుడి అభివృద్ధి కోసం విరాళం అందజేత

**గుమ్మడిదల, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:** గుమ్మడిదల మండల కేంద్రంలో ఎల్లమ్మతల్లి గుడి అభివృద్ధి కొరకు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, చిట్కుల్ సర్పంచ్ నీలం మధు ముదిరాజ్ 2 లక్షల 111 రూపాయల విరాళం గుమ్మడిదల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు దేవుని చెరువు నర్సింలు ముదిరాజ్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిమ్ముల నర్సింహారెడ్డి, ఉప సర్పంచ్ దాకూరి మొగులయ్య, జెడ్పీటీసీ కుమార్ గౌడ్, దేవాదాయ కమిటీ చైర్మన్ మద్దుల బాల్‌రెడ్డి, వార్డు సభ్యులు కాలకంటి రవీందర్‌రెడ్డి, అంబ రాములు, ఆకుల సత్యనారాయణ, బండాల భాస్కర్, అతినారం రాము, ఆకుల ఆంజనేయులు, స్టార్ సంజీవరెడ్డి, గుమ్మడిదల మండల ముదిరాజ్ సంఘం అద్యక్షులు, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు గ్యారల మల్లేష్, జింక గోపాల్, చింత వీరేశ్ పాల్గొన్నారు.

## మతిస్థితం లేని వ్యక్తి మృతి

**సదాశివపేట, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:** సదాశివపేటలో తహసీల్దార్ కార్యాలయం రోడ్డు ప్రక్కన ఒక మతిస్థితం లేని వ్యక్తి వయస్సు 30నుండి 35సంవత్సరాలు స్పృహతప్పి పడి ఉన్నాడని 100 నెంబర్ ఫోన్ రాగా వెంటనే అట్టి వ్యక్తిని 108 అంబులెన్స్‌లో సంగారెడ్డి ప్రభుత్వా స్పత్రికి తరలించామని, అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం మధ్యాహ్నం మృతి చెందాడు. అట్టి వ్యక్తి గత కొన్ని రోజులుగా సదాశివపేట పట్టణంలో మతిస్థి తం లేకుండా తిరుగుతూ ఉండేవాడు అని తెలిసింది. ఈ వ్యక్తి మృతదేహం సం గారెడ్డి ప్రభుత్వాస్పత్రి మార్చురీ గదిలో ఉన్నది. ఈ వ్యక్తిని ఎవరై నా గుర్తు పట్టిన యెడల సదాశివపేట ఇన్స్‌స్పెక్టర్ 8712656721కు కాల్ చేయాలని పట్టణ పోలీసులు కోరారు.

### స్థిరత్వంతో కూడిన యుగం ప్రారంభమైంది పురి

అమాయకత్వంతో కూడిన యుగం ముగిసింది. ఇప్పుడు స్థిర త్వంతో కూడిన యుగం ప్రారంభమైందని ఇండియా ఎనర్జీ వీక్ ముగింపు వేడుకలలో కేంద్ర పెట్రోలియం సహజ వాయువు మరియు గృహ నగర వ్యవహారాల శాఖ మాత్యులు శ్రీహర్దీప్ సింగ్ పురి అన్నారు. టీ20 అధ్యక్షత కింద నిర్వహించే భారీ కార్యక్రమాలలో మొదటిదిగా ఇది భారతదే శానికి వినూత్న అవకాశం అందించిందని ఇంధన రంగంలో ప్రభుత్వ చేపట్టిన కార్యక్రమాలను ప్రదర్శించే అవకాశమూ లభించిందన్నారు. 2070 నాటికి సీఓపీ 26లో వెల్లడించిన ట్లుగా నెట్ జీరో లక్ష్యం చేసుకోగలమని పురి అన్నారు.